# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రఘురామకృష్ణం రాజుకు ఎమ్మెల్యే దగ్గుబాటి శుభాకాంక్షలు


సంపుటి:13 | సంచిక:174 | గురువారం | నవంబర్ 14, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


## ప్రశాంతంగా ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలు

వయనాడ్ లో 60.79 శాతం పోలింగ్



వయనాడ్ లోక్ సభ నుంచి కాంగ్రెస్ తరపున బరిలో ప్రియాంక గాంధీ

10 రాష్ట్రాల్లోని 31 అసెంబ్లీ స్థానాలకు కూడా ఉపఎన్నికలు


2


## పేదలకు ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం




దర్భంగాలో ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్

### అధికారులు జడ్జిలు కాలేరు..

### ఇళ్లను కూల్చివేసే రైట్స్ లేవ్: సుప్రీంకోర్టు





**నిర్మాణాల కూల్చివేతకు 15 రోజుల ముందు నోటీసులు ఇవ్వాల్సిందే**

**నోటీసులను రిజిస్టర్డ్ పోస్టులో పంపడంతోపాటు నిర్మాణం వెలుపల అంటించాలి**

**నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలి**

**రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరం**

**రూల్ ఆఫ్ లాను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

న్యూఢిల్లీ: కార్యనిర్వహక అధికారి జడ్జి కాలేరని, ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించి, వాళ్ల ఇళ్లను కూల్చివేయాలని నిర్ణయించే అధికారం కూడా వారికి లేదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల ఇళ్లను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని జస్టిస్ బిఆర్ గవాయ్, కేవీ విశ్వనాథ్‌నలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 'కేవలం నిందితులు లేదా దోషులుగా ఉన్నందున ప్రజల ఇళ్లను కూల్చివేస్తే అది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. మహిళలు, పిల్లలను రాత్రిపూట వీధుల్లో చూడడం సంతోషకరమైన దృశ్యం కాదు. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోగా కూల్చివేతలు చేపట్టరాదు. అంతేకాకుండా కూల్చివేత ప్రక్రియను వీడియో తీయాలి. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం కూల్చివేతకు ఆదేశించినా తమ ఆదేశాలు వర్తించవు. రాజ్యాంగం, క్రిమినల్ చట్టం ప్రకారం నిందితులు, దోషులకు కొన్ని హక్కులు రక్షణలు ఉన్నాయి' అని ధర్మాసనం తెలిపింది.


మిగతా 2లో


# రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం

**విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై బుచ్చయ్య చౌదరి, బొండా ఉమ ప్రశ్నలు**

**వివరంగా సమాధానమిచ్చిన మంత్రి నారా లోకేశ్**

**2019లో నిర్ణయించిన స్థలంలోనే సెంట్రల్ వర్సిటీని పూర్తిచేస్తామని లోకేశ్ హామీ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వచ్చే రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో ప్రకటించారు. రాజకీయంగా తమకు మంచి పేరు వస్తుందన్న దుగ్ధతో గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి అయిదేళ్లు పనులు ముందుకు సాగకుండా జాప్యం చేశారని విమర్శించారు. 2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విభజనచట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై శాసనసభ్యులు బుచ్చయ్యచౌదరి, బోండా ఉమ అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో లోకేశ్ సమాధానమిచ్చారు. 2014-19 మధ్య చంద్రబాబునాయుడు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు.


మిగతా 2లో




## ఆర్థిక సమస్యలు, సవాళ్లు ఉన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టులపై ముందుకుపోతాం



### జలవనరుల శాఖపై అసెంబ్లీలోని తన ఛాంబర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీరు**

**రాష్ట్ర ప్రభుత్వ వాటర్ పాలసీ, గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానంపై చర్చ**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నదుల అనుసంధానం ద్వారా...వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటితో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని సీఎం అభిప్రాయ పడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం పూర్తిచేసి లక్షల ఎకరాల సాగునీటి అవసరాలు తీర్చామని సీఎం అన్నారు. ఇప్పుడు దానికి కొనసాగింపుగా......నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సీఎం చెప్పారు. ఇందులో భాగంగానే గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధానంపై దృష్టిపెట్టినట్లు సిఎం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్లేందుకు


మిగతా 2లో


## బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం:మంత్రి ఎస్.సవిత



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వెనుకబడిన తరగతుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల ఏపీ గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి ఎంపికైన విషయం విధితమే. బుధవారం తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.


మిగతా 2లో


## రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్ట్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ పై సమగ్ర రవాణా ప్రణాళిక(సీఎంపి) సిద్ధం చేశాం అని.. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్రప్రభుత్వానికి పంపించాం అని రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెట్రో ప్రాజెక్ట్ పై స్వయంగా కేంద్రమంత్రిని కలిసామని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు అని గుర్తు చేశారు. విశాఖపట్నంలో మొత్తం 76.90 కిమీ మేర రెండు ఫేజ్‌లలో నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం చేపడతాం అని పురపాలక మరి యు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు.


మిగతా 2లో


## మహిళా పోలీసులా? మహిళా సంరక్షణ కార్యదర్శులా?

### 13,816 మంది మహిళా సంరక్షణ కార్యదర్శుల ఉద్యోగాలపై హోంమంత్రి వంగలపూడి అనిత కీలక ప్రకటన !



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన వ్యవస్థలలో సచివాలయ వ్యవస్థ అత్యంత ప్రధానమైనది. ఈ వ్యవస్థలో భాగంగా పలు పోస్టులను నాటి ప్రభుత్వం భర్తీ చేసింది. ఆ పోస్టులలో మహిళా సంరక్షణ కార్యదర్శి ఒకటి. ఈ మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రతీ సచివాలయానికి ఒకరిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే వీరు పోలీసులా? లేక వీరికి అంటూ ప్రత్యేక విధులు ఉన్నాయా? అనేదానిపై నాటి ప్రభుత్వం జాబ్ చార్ట్ ఇచ్చినప్పటికీ దానిపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వలేదు. గతంలో వీరిని పోలీసులుగా కూడా అభివర్ణించింది. అయితే పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అదికాస్తా పెండింగ్‌లో పడింది.


మిగతా 2లో


## అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై కేసులు పెడితే తప్పేంటి? : హైకోర్టు




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టుల పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయమూర్తులను కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని వెల్లడించింది. పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించాలి కాని పిల్ వేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులు చట్టనిబంధనలకు అనుగుణంగా పోస్టులు పెడుతుంటే తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యానించింది. పిల్‌లో తగిన ఉత్తర్వులు ఇస్తామని ధర్మాసనం వెల్లడించింది. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు పెట్టడంపై జర్నలిస్ట్ విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్ట్ విచారణ జరిపింది.

ప్రజాభూమి

## హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై హైకోర్టులో విచారణ వాయిదా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ), లోకాయుక్త కమిషన్ లను అమరావతి నుంచి తరలింపు అంశంపై ఏపీ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్ లను అమరావతిలోనే ఉంచుతామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా సంస్థలను అమరావతిలోనే కొనసాగించేందుకు వీలుగా చట్టసవరణ చేస్తామని పేర్కొంది. హెచ్ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై మద్దిపాటి శైలజ అనే మహిళ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాస్ వాదనలు వినిపించారు. అనంతరం, తదుపరి విచారణను హైకోర్టు మూడు నెలలకు వాయిదా వేసింది.

## ప్రశాంతంగా ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలు

రాంచీ : ఝార్ఖండ్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 43 నియోజక వర్గాల్లో 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు వరకు 64.86 శాతం ఓటింగ్ నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తదితర ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.
మొదటి విడత పోలింగ్‌లో భాగంగా పలువురు రాజకీయ, క్రీడా ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఝార్ఖండ్ గవర్నర్ సంతోష్ కుమార్ గంగవార్ రాంచీలోని ఏటీఐ కేంద్రంలో ఓటు వేశారు. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆయన సతీమణి కల్పనా సోరెన్ రాంచీలో ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని ఓటు వేసిన అనంతరం సోరెన్ పేర్కొన్నారు.

**వయనాడ్‌లో 60.79 శాతం పోలింగ్**

దేశమంతా ఎంతో ఆసక్తిగా చూసిన కేరళలోని వయోనాడ్ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 60.79 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఈ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి యూడీఎఫ్ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. ఇంతకు ముందు ఇక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరుసగా రెండు సార్లు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. రాయ్ బరేలీ స్థానాన్ని ఉంచుకుని, వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేసిన నేపథ్యంలో ఇక్కడ ఉపఎన్నిక వచ్చింది. ఇప్పుడు తన సోదరుని స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేశారు.

## పేదలకు ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం

పాట్నా: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ బీహార్‌లోని దర్భంగాలో ఎయిమ్స్ వైద్యశాలకు శంకుస్థాపన చేశారు. సుమారు 12 వేల కోట్ల ఖరీదైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ప్రజల సంక్షేమానికి ఎన్డీఏ సర్కారు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. దర్భంగా ఎయిమ్స్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్య విషయాల్లో పెను మార్పు రానున్నట్లు ఆయన వెల్లడించారు. పొరుగు దేశమైన నేపాల్ నుంచి కూడా వైద్య చికిత్సకు జనం రానున్నట్లు ఆయన తెలిపారు.బీహార్‌లో ఎంతో అభివృద్ధి జరుగుతోందని ప్రధాని అన్నారు. గత ప్రభుత్వాలు బీహార్ ప్రజలు ఆరోగ్యం గురించి ఆలోచించలేదని, ఆరోగ్య మౌళికసదుపాయాల్ని కల్పించలేకపోయినట్లు చెప్పారు. గతంలో ప్రభుత్వాలు తప్పుడు వాగ్దానాలు చేశాయని, కానీ నితీశ్ కుమార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితి మెరుగైందన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారి కోసం దేశవ్యాప్తంగా 1.5 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు



చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను కల్పించిందని, మరో 75వేల మెడికల్ సీట్లను సృష్టించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.నితీశ్ కుమార్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, రాష్ట్రంలో ఉన్న జంగిల్ రాజ్‌ను తొలగించినట్లు ఆయన తెలిపారు. వరద సమస్యలను దూరం చేసేందుకు బీహార్‌లో ఎన్డీఏ సర్కారు సుమారు 11 వేల కోట్ల ప్రాజెక్టులను అమలు చేస్తోందన్నారు.

**ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించేందుకు నితీష్ కుమార్ యత్నం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాల్గొన్న ఓ సభలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించేందుకు నితీష్ కుమార్ యత్నించారు. అయితే నితీష్ ప్రయత్నాన్ని అడ్డుకున్న మోదీ.. వద్దని వారించారు. ఈ ఘటన సభలో ఉన్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ప్రధాని మోదీ వెంటనే నితీస్ కుమార్ చేతులు పట్టుకుని, పైకి లేపారు. ఆయనతో మోదీ కరచాలనం చేశారు. ఆ తర్వాత నితీష్ కుమార్.. ప్రధాని మోదీ పక్క సీటులో కూర్చొన్నారు.అయితే నితీష్ కుమార్ ఇలా చేయడం ఇదే తొలిసారి కాదు.ఈ ఏడాది జూన్‌లో నితీష్ కుమార్ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో మోదీ పాదాలను తాకేందుకు ప్రయత్నిం చడం ద్వారా అక్కడున్న వారందరినీ ఆశ్చ ర్య పరిచారు. అంతకు ముంద ఈ ఏడాది ఏప్రిల్‌లో నవాడాలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో కూడా నితీష్ కుమార్ కొద్దిసేపు ప్రధాని మోదీ పాదాలను తాకారు.ఇక, ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మా ట్లాడుతూ.. రాష్ట్ర పరిపాలనను గతంలో ఉన్న చట్టవిరుద్ధమైన స్థితి నుంచి మార్చడంలో సీఎం నితీష్ కుమార్ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. నితీష్ కుమార్ సుపరి పాలన నమూనాను ఏర్పాటు చేసారని.. జంగిల్ రాజ్ యుగం నుండి రాష్ట్రాన్ని బయటకు తీశారని అన్నారు. ఇందుకు నితీష్ కుమార్‌ను ఎంత ప్రశంసించిన తక్కువేనని అన్నారు. ఎన్డీయే పాలనలో బీహార్ ఆరోగ్య మౌలిక సదుపాయాలలో మెరుగుదలలను కూడా మోదీ ప్రస్తావించారు.

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్

మొదటిపేజీ తరువాయి

2019లో రోడ్డు విస్తరణలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఎలాంటి నోటీసులను ఇవ్వకుండా కూల్చడం వల్ల తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు సుప్రీంకో ర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో సుప్రీం కోర్టు ఈనెల 6న తీర్పు ఇవ్వగా, రెండు రోజుల తర్వాత అందుకు సంబంధించిన పూర్తిస్థాయి కాపీని అధికారులు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపునిచ్చింది.

## మహిళా పోలీసులా? మహిళా సంరక్షణ కార్యదర్శులా?

మొదటిపేజీ తరువాయి

అయితే తాజాగా మహిళా సంరక్షణ కార్యదర్శిలు విధులు, జాబ్ చార్టులపై టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ అంశంపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వివరణ ఇచ్చారు. త్వరలోనే సంబంధిత శాఖలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో వెల్లడించారు.మహిళా సంరక్షణ కార్యదర్శుల విషయంలో గౌరవ సభ్యులు తమ సలహాలు, సూచనలు అందించాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు. గ్రామ సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శుల విధుల గురించి క్లారిటీ ఇవ్వాలని ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గౌరు చరితారెడ్డి, మాధవిరెడ్డి కోరారు. వారి ప్రశ్నలకు అసెంబ్లీలో హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం మహిళా సంరక్షణ కార్యదర్శుల విషయంలో యాక్టులు కూడా చదవకుండా జీవోలు ఇష్యూ చేసిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. 2019లో రిక్రూట్ మెంట్ సమయంలో మహిళా పోలీసులుగా ఎలాంటి ట్రైనింగ్, పరీక్షలు లేకుండా చేశారన్నారు. సుమారు 15 వేల మందిని రిక్రూట్ చేసుకుంటే.. అందులో 13,815 మంది పనిచేస్తున్నారని.. మరో 1,189 ఖాళీలు ఉన్నాయని సభకు తెలిపారు. 2021లో మరో జీవో తెచ్చి.. వారిని మహిళా సంరక్షణ కార్యదర్శులుగా మార్చారని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు.మహిళా సంరక్షణ కార్యదర్శులకు సుమారు 6 శాఖలతో కలిపి జాబ్ చార్ట్ ఇచ్చారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. చీఫ్ సెక్రటరీకి ఎన్ని బాధ్యతలు ఉంటాయో.. అన్ని బాధ్యతలు వీరికి ఇచ్చారని విమర్శించారు. ఇది జగన్ ప్రభుత్వం యొక్క అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. పోలీస్ శాఖలో ఉద్యోగాలు అంటే దేహధారుడ్య పరీక్షలు, రాత పరీక్షలతో పాటు ట్రైనింగ్ కూడా ఉంటుందని.. కానీ వీరికి కేవలం 2 వారాల ట్రైనింగ్‌తో పోలీసులుగా మార్చే ప్రయత్నం చేశారన్నారు. ఇదంతా కేవలం పోలీస్ శాఖలో 15 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అని చెప్పుకొనేందుకు చేసిన వృథా ప్రయత్నమని మండిపడ్డారు. దీంతో పాటు మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఇష్టం లేకుండానే పోలీస్ యూనిఫామ్ వేయించాలానే ప్రయత్నం చేశారమండి పడ్డారు.

**త్వరలో మహిళా సంరక్షణ కార్యదర్శుల విధులపై శాశ్వత నిర్ణయం**

యూనిఫామ్స్, జాబ్ ఛార్టులపై కోర్టుల్లో 7 రిట్ పిటిషన్లు కూడా దాఖలయ్యాయని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వానికి జాబ్ చార్టులపై కనీస అవగాహన లేదని విమర్శించారు. అందుకే మహిళా సంరక్షణ కార్యదర్శులు రిపోర్ట్ చేయాల్సింది గ్రామ సెక్రటరీకి, అడ్మిన్ రైట్స్ పోలీస్ శాఖలు, జీతాలు, సెలవులు ఇచ్చేది ఎంపీడీవోలు అని చెప్పారు. ఇన్ని శాఖల సంబంధం వల్ల మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చివరికి వీరిని గత ప్రభుత్వం ఎస్కార్ట్ డ్యూటీలు, బందోబస్తు డ్యూటీలతో పాటు క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో కూడా ఉపయోగించుకుందన్నారు. గత ప్రభుత్వ అవివేకం వల్ల ఎన్నో ఇబ్బందులు పడిన మహిళా సంరక్షణ కార్యదర్శుల విషయంలో చర్చ జరగాలన్నారు. వారిని ఏ శాఖకు కేటాయించాలి అన్న అంశంపై గౌరవ సభ్యులు తమ సలహాలు, సూచనలు లిఖిత పూర్వకంగా అందజేయాలని కోరారు. సంబంధిత శాఖలతో చర్చ జరిపి అతి త్వరలోనే మహిళా సంరక్షణ కార్యదర్శుల విధులపై శాశ్వత నిర్ణయం తీసుకుంటామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

**వైసీపీ నేతల అరెస్టులపై జగన్ కు హోంమంత్రి కౌంటర్..!**

వైసీపీ నేతల అరెస్టులపై జగన్ కు హోంమంత్రి అనిత కౌంటర్ ఇచ్చారు. అసభ్య పోస్టులు పెట్టిన వారిపై పలు కేసులు నమోదు అయ్యాయి. కానీ వైసీపీ నేతలు ఈ కేసుల పై గగ్గోలు పెడుతున్నారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెడుతున్నారో వాళ్ళకు తెలుసా అని ప్రశ్నించిన హోంమంత్రి.. రాజకీయ ముసుగులో వచ్చిన వైసీపీ నాయకుల గురించి ప్రజల ముందు ప్రభుత్వం ఉంచుతుంది.అయితే గతంలో వాళ్ళ పార్టీ లోనే ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజు పై అప్పట్లో వాళ్ళు పెట్టింది అక్రమ కేసు కాదా అని అడిగిన హోంమంత్రి.. మేము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాము. మీ మాదిరి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేయడం లేదు. డిజిటల్ కార్పోరేషన్ ఎండిగా వాసుదేవరెడ్డిని చేసి ప్రభుత్వ నిధులతో సోషల్ మీడియా వ్యవస్థల్ని నడిపించారు. అయితే రాయలసీమలో అడపిల్లలను ఎవరైనా ఎమన్నా అంటే ఊరుకోరు. కానీ జగన్ ఏం చేస్తున్నాడు. తమ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని కోర్టులకు వెళ్తున్నారు అని అన్నారు హోంమంత్రి అనిత

## రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు కియా తెచ్చారని, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, నెల్లూరులో విండ్ టర్బయిన్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, సెల్‌ఫోన్, ఉభయగోదావరిలో ఆక్వా, ఉత్తరాంధ్ర ఐటీ, మెడికల్ డివైజ్, ఫార్మా పరిశ్రమలను ప్రోత్సహించారని పేర్కొన్నారు.విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటుచేశారని, ఐఐటీ తిరుపతికి, ఐఐఎం విశాఖకి, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి, ట్రిపుల్ ఐటీ కర్నూలుకు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి కేటాయించారని వివరించారు.

అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఇదేనని, 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడం కాదని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు.ఐఐటీ తిరుపతికి ఆగస్టు 9, 2016లోనే భూములు కేటాయించి పనులు ప్రారంభించామని, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి ఏప్రిల్ 16, 2016లో 172 ఎకరాలు, విశాఖలో ఐఐఎంకు ఏప్రిల్ 16, 2016లో 240 ఎకరాలు భూములు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి ఏప్రిల్ 16, 2016లో 491 ఎకరాలు, ఐషర్‌కు 255 ఎకరాలు, ట్రిపుల్ ఐటీలకు కూడా అప్పట్లోనే భూములు కేటాయించినట్టు పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన భూములు కేటాయించడమే గాక, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, పనుల పురోగతిని ఆనాడు ప్రతినెలా ముఖ్యమంత్రి సమీక్షించారని చెప్పారు.అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విభజన చట్టంలో ఉన్న విద్యా సంస్థలను కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, పనులను పూర్తిచేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేశారని కొనియాడారు. ఆయా విద్యాసంస్థలకు పెండింగ్ లో ఉన్న రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని లోకేశ్ వివరించారు.

## బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం:మంత్రి ఎస్.సవిత

మొదటిపేజీ తరువాయి



తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేర్చుతానని, అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు వెంకట గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. బీసీలను అధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించారన్నారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైందన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు దారి మళ్లించి, బీసీలకు జగన్ తీవ్ర ద్రోహం చేశారన్నారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి బీసీలకు మంచి రోజులు వచ్చాయన్నారు. బీసీలో అన్నికులాలకు మేలు కలిగేలా కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారన్నారు. గౌడ సామాజిక వర్గానికి లబ్ధికలిగేలా ఎన్నో పథకాలు అమలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తికి సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సవితను గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి

'2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ ఐటం 12 ప్రకారం విజయవాడ, విశాఖకు మెట్రో రైలు పై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని పొందుపరిచారు. దీని ప్రకారం 2014లో డీపీఆర్ సిద్ధం చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నాటి టీడీపీ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత 2015లోనే డీఎంఆర్సీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది'అని పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖపట్నంకు సంబంధించి 42.5 కి.మీల నెట్ వర్క్‌తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారు.2019 ఏప్రిల్ లో టెండర్లు పిలవగా కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేసాయి..అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసి ఉంటే విశాఖపట్నంతో పాటు విజయవాడకు మెట్రో రైలు వచ్చి ఉండేది..కానీ విశాఖపట్నంలో భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో ప్రాజెక్ట్‌ను పెండింగ్‌లో పెట్టేసారని మంత్రి నారాయణ వెల్లడించారు. తిరిగి 2020 మార్చి 19న గుర్గాంకు చెందిన వీఎంటీసీ అనే కంపెనీకి విశాఖ మెట్రో డీపీఆర్ బాధ్యతలు అప్పగించగా....మొత్తం 76.9కిమీతో 14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డీపీఆర్ ఇచ్చిందని మంత్రి తెలిపారు. 2021 ఏప్రిల్‌లోనే డీపీఆర్ ఇచ్చినప్పటికీ 2023 డిసెంబర్ 15వ తేదీ వరకూ వైసీపీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. దీనికి సంబంధించి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి లేఖ ఇవ్వడంతో పాటు సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాశారని గుర్తు చేశారు. రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ అన్నారు. మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర రెండో కారిడార్‌లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర మూడో కారిడార్ లో తాటిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్‌కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచానా వేసామన్నారు. ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్ల తో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు మంత్రి నారాయణ. అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు మంత్రి....ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతుని వాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా ,అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్ ప్లాంట్ జంక్షన్‌ల వద్ద టూ లెవల్ మెట్రో,ఫ్లై ఓవర్‌లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

## ప్రాజెక్టులపై ముందుకుపోతాం

మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలు సిద్ధం చేశామని.... ఇప్పుడు ఆ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నా రు. దీన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా సిఎం సూచనల మేరకు ఇరిగేషన్ అధికారులు గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. గోదావరి-కృష్ణ-పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. గోదావరి నీటిని పోలవరం నుంచి కృష్ణా నదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ కు, అక్కడి నుంచి బనకచర్లకు తరలించే ప్రాజెక్టు ప్రతిపాదనలపై చర్చించారు. రెండో ప్రతిపాదన కింద....పోలవరం నుంచి కృష్ణానదికి, అక్కడి నుంచి బొల్లాపల్లికి, అక్కడి నుంచి సోమశిల ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్చించారు. ఎక్కువ మొత్తంలో గోదావరి నీటిని తీసుకునేందుకు పోలవరం కుడి కాలువ సామర్థ్యం పెంచడం కోసం విస్తరణ చేపట్టాలా లేక కాలువకు సమాంతరంగా మరో కాలువ తవ్వాలా అనే అంశంపైనా చర్చించారు. రెండు ప్రతిపాదనల్లో దేని ద్వారా అయితే సత్వర ఫలితాలు వస్తాయి....దేనికి తక్కువ ఖర్చు అవుతుందనే అంశాలపైనా అధికారులు ప్రాథమిక వివరాలు తెలిపారు. మూడు నదుల అనుసంధానంతో పాటు....పోలవరం కాలువ సామర్థ్యం పెంపుపై మరింత కసరత్తు చేయాలని సిఎం సూచించారు. ఆర్థికంగా ఇదొక పెద్ద సవాల్ అయినా....రైతాంగ అవసరాలను, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచనలో తాను ఉన్నట్లు సిఎం తెలిపారు. అనంతరం....పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పనులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2022 నుంచి పోలవరం పునరావాస కాలనీల్లో అన్ని నిర్మాణాలను కాంట్రాక్టర్లు నిలిపివేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం ఆ కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులే రూ.155 కోట్లు వరకు ఉన్నాయని తెలిపారు. పాత రేట్లతో ఇప్పుడు పనులు చేయలేమని కాంట్రాక్టర్లు చెపుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై చర్చించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. తిరిగి పోలవరం పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో.....భూసేకరణ, పునరావాసం పనులు కూడా సమాంతరంగా చేపట్టాలని సిఎం సూచించారు. వీటికి తక్షణ అవసరాల కింద రూ.2,600 కోట్లు అవసరమని అధికారులు తెలపగా..దీనిపై త్వరలో ఆదేశాలు ఇస్తానని సిఎం తెలిపారు. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణంపై ప్రాజెక్టు వద్ద జరిగిన వర్క్ షాప్ లో వచ్చిన అభిప్రాయాలు, నిర్ణయాలను అధికారులు సిఎంకు వివరించారు. పోలవరం పనుల షెడ్యూల్ పై పూర్తి స్థాయి స్పష్టత వచ్చిన తరువాత తాను పోలవరం ప్రాజెక్టును సందర్శించి...అక్కడే పనులపై షెడ్యూల్ ప్రకటిస్తానని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న వాటర్ పాలసీపైనా సమీక్షలో చర్చ జరిగింది. మరికొంత కసరత్తు తర్వాత దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ సమీక్షలో జనవనరుల శాఖా మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి

# బ్రహ్మంగారి కళ్యాణమునకు పట్టు వస్త్రాల సమర్పణ



ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 416వ జయంతి మహోత్సవ సందర్భంగా స్వామివారు అవతరించి పవిత్ర సుదినమైన కార్తీక శుద్ధ ద్వాదశి నాడు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవమునకు ప్రభుత్వ లాంఛనం తరుపున మహానంది ఈవో శ్రీ కాల్వ శ్రీనివాసులు రెడ్డి మహానంది పండితులతో కలిసి పట్టు వస్త్రాలను సమర్పించారు వీరికి ముందుగా ఆలయ మర్యాదలతో ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు

# సర్వం వీరబ్రహ్మమయంతో వైభవంగా416వ జయంతి





ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి షోడ శోత్తర చతుశ్శత(416) జయంతి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా స్వాములవారి ఆలయ ప్రాంగణం నందు ఆలయ ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో స్వాములవారి భక్తుల కోలాహలముతో వేదమంత్ర ఉచ్చరణతో సర్వం బ్రహ్మనామ స్మరణంతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు అవతరించిన సుదినము రోజున ఉదయం సుప్రభాత సేవలతో మొదలై గణపతి హెూమాలతో,మహా కలశోత్సవములతో పూజలతో పూర్వపు మఠాధిపతుల కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి,వీరభద్రస్వామి,వీరభట్లయ్య దత్తాత్రేయ వారి దంపతులు సతీసమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం 416 మహా కలశోత్సవములుతో ఆలయ ప్రాంగణం నుండి మాడవీధుల్లో మహిళామణులతో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఉద్యానవనం వద్ద ఏర్పాటు చేసిన స్వామివారి శిలా మూర్తి విగ్రహానికి విశేష క్షీరాభిషేకము,పంచామృత అభిషేకము పూజలను నిర్వహించడం జరిగినది.రాత్రి శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవములు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్వామివారి భక్తులు,స్థానికులు పాల్గొన్నారు

# కొత్తూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ప్రజా భూమి బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన సోమిరెడ్డి పల్లె-1 గ్రామ సచివాలయం పరిధిలోని కొత్తూరు గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కొత్తపల్లి ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలో వారానికి రెండు రోజులు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు మరియు ప్రజా ప్రతినిధులతో వ్యవసాయానికి సంబంధించిన గ్రామస్థాయి క్షేత్ర దర్శనం చేస్తామని రైతులు రబీ 2024-25 ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రబి పంట కాలంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం వాటా ఒక ఎకరానికి వరికి 630, నువ్వులకు 180, వేరుశెనగకు 480 పెసలకు 270 జొన్నలకు 315 మినుముకు 285 పొద్దుతిరుగుడుకు 300 బుడ్డ సెనగకు 480 పంట సాగు చేసే రైతులు తమ వంతు బీమా పరిహారాన్ని బ్యాంకుల ద్వారా డిసెంబర్ 15 లోపల చెల్లించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా వారు గ్రామస్థాయి పొలాలను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో, టిడిపి సీనియర్ నాయకులు తిప్పన నారాయణ,రామసుబ్బారెడ్డి, శివ నారాయణ,మరియు కొత్తూరు గ్రామం ప్రజలు రైతులు పాల్గొన్నారు

# పెద్దవాగు ప్రాజెక్ట్ బాధితులను ఆదుకోవాలి



ప్రజాభూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పై మరియు మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఇంటి విలువలకు సంబంధించి 140 పేర్లు తొలగించడం పై మరియు పెద్దవాగు ప్రాజెక్ట్ కట్ట తెగిపోవడం వలన మండలంలో మేడేపల్లి రామవరం పంచాయతీలో గృహాలు కొట్టుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, మరియు పంట పొలాల్లో ఇసుక మేటలు వలన రైతులకు జరిగిన నష్టాన్ని వివరించి వారికి నష్టపరిహారం అందించాలని,అదేవిధంగా పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేసి రైతన్న ఆదుకోవాలని,మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మరియు ఏలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కలిసి మండలంలోని సమస్యలను వివరించడం జరిగింది. వారు స్పందిస్తూ ముంపు మండలాల సమస్యలను సీఎం నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు త్యాగాలు చేస్తున్న ఏ ఒక్క నిర్వాసితుడకి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి గొంది నాగేశ్వరావు, నాయకులు కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, కురుమేళ్ళ సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# నేడు కాజులూరులో జిపిడిపి యాక్షన్ ప్లాన్ పై ఒకరోజు శిక్షణ!

ప్రజాభూమి, రామచంద్రపురం.



గ్రామాల అభివృద్ధిపై (జిపిడిపి) మండలపరిదిలో గల అధికారులకు ఒకరోజు శిక్షణ ఇవ్వనున్నట్లు కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు తెలియజేసారు. ఈమేరకు బుదవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక విలేఖర్లకు ఈవిషయం తెలిపారు.గ్రామాల అభివృద్ధి, తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఆజిఎస్ ఎపిఒలు, స్త్రీ శక్తి ఎపిఎం, మండల వ్యవసాయ అధికారి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఇ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పశువైద్యశాఖ వైద్యులు, ఇఒపిఆర్డి, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్ తదితరలకు ఈశిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైయ్యేవారందరూ తమ ఆధార్ కార్డును జిరాక్స్ కాఫిలను విడిగా తీసుకురావాలని ఎంపిడివో తెలియజేశారు.ఇదిఇలా ఉండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ జిల్లాలోఅమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులకు మరోసారి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడతాదని ఎంపిడిఓ రాంబాబు పేర్కొన్నారు.

# అసాధ్యమన్న గెలుపును సుసాధ్యం చేసిన యనమల దివ్య

**దివ్య నాయకత్వ పటిమకు అధిష్టానం గుర్తింపు**

**ప్రభుత్వ విప్ గా నియామకం**

పారుపల్లి నవీన్ ప్రజా భూమి ప్రతినిధి



తుని ఎమ్మెల్యే యనమల దివ్య తండ్రికి తగ్గ తనయరాల అనిపించుకున్నారు.తొలి ప్రయత్నంలోనే అసెంబ్లీ గడపెక్కిన యనమల దివ్య కు ఆరునెలలు గడవకుండానే కేబినెట్ హెూదా లభించింది.1983లో తెలుగుదేశం జెండా కట్టేందుకు ఎవరూ సాహసించని రోజులవి. అందు లోనూ తెలుగు దేశం అభ్యర్థి యనమల రామ కృష్ణుడు రాజకీయాలకు కొత్త.రాజకీయ ఉద్దండులు రాజా బుల్లి బాబు కుటుంబంపై గెలుపు సాధ్యమేనా అని అందరూ తటపటాయించిన వారే.వారి అంచనాల న్నింటినీ తలకిందుల చేస్తూ యనమల రామకృష్ణుడు అప్పట్లో మోగించిన జయభేరి నిన్న మొన్నటి వరకూ అప్రతిహతంగా కొనసాగింది. తొలి ప్రయత్నంలోనే యనమల రామకృష్ణుడుకు కేబినెట్ ర్యాంక్ వరించింది. ఇది 40ఏళ్ళ చరిత్ర.ఇప్పుడు యనమల దివ్య చరిత్రను తిరగరాసారు. తుని నియోజకవర్గంలో పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిన వేళ అస్సలు ఇక్కడ ఏమి లేదు... ఆమె వచ్చి ఏమి సాధిస్తారన్న ప్రశ్నలే వేలెత్తి చూపించాయి.అందరూ గెలుపు అసాధ్యమంటే...కాదు కాదూ సుసాధ్యం చేస్తానని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బాధ్యతలను స్వీకరించారూ యనమల దివ్య.ఏడాది పాటు మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం పేరిట నియోజకవర్గంలో ఆమె ఎక్కని గడప లేదు. ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య విజన్ ఉన్న జననేత్రిగా ఆమె విజన్ జనహృదయాల్లో చాటుకుంది. అప్పటి వరకూ అంతా మేమే అన్నట్టుగా వ్యవహరించి మేము లేకుండా గెలుపెక్కడని ఒకరిద్దరు నాయక గణం అలక పానుపెక్కారు.అయినా ప్రజలు యనమల బిడ్డయిన జనహృదయ నేత యనమల దివ్య వెంటనే నడిచారు.అసాధ్యమైన గెలుపును సుసాధ్యం చేస్తూ తొలి ప్రయత్నంలోనే అసెంబ్లీ గడపెక్కారూ యనమల దివ్య.గెలిచిన ఐదు నెలల్లోనే ఎవ్వరూ ఊహించని రీతిలో అభివృద్ధి పథకాల వద్దన ప్రారంభించిన ఈమె ఎన్ఆర్జీఎస్ నిధులు కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ వివక్షత చూపకుండా అన్ని గ్రామాలకు సర్దుబాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచారు.మరో వైపు ప్రభుత్వం కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న తీరు అధిష్టానం మెప్పు పొందింది.ఆమె

రాజకీయ చాతుర్యం,శాసన సభా వ్యవహారాల్లో యన మల దివ్య కు ఉన్న పరిజ్ఞానాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు,యువ నేత నారా లోకేష్ బాబు..యనమల దివ్యకు కేబినెట్ ర్యాంక్ కల్పించారు.స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఈమెను ప్రభుత్వ విప్ గా నియమించారు.ఆనాడు తండ్రి తొలి ప్రయత్నంలోనే అసెంబ్లీకి వెళ్ళి మంత్రి అయితే ఇప్పుడు యనమల దివ్య విప్గా పదవి పొంది కేబినెట్ ర్యాంక్ సాధించారు. యనమల దివ్య నియామకంపై తుని నియోజకవర్గంలో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి

# జి.జి.హెచ్ లో సెక్యూరిటీ గార్డ్ కు ఈఎస్ఐ కార్డులు, బకాయి పిఎఫ్ లు చెల్లించాలి

## ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి లో పార్కింగ్ కు స్థలం కేటాయించాలి..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు కే రామయ్య అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. మోహన్ రావు, బి స్వామి బాబులు హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు తక్షణమే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పిఎఫ్ పాత బకాయిలు , బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ కార్మికులకు జీవోలు ప్రకారంగా జీతాలు అమలు చేయాలని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రోజుకు 3 వేల వరకు పేషెంట్లు వైద్య చికిత్స కొరకు వస్తూ ఉంటారని, వారికి కనీసం బైక్ పార్క్ చేసుకునే స్థలం కరువైందని, రోడ్ల పై పార్కింగ్ చేస్తుంటే బైకులు దొంగలిస్తున్నారని, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ప్రత్యేక అధికారైన జిల్లా కలెక్టర్ గారు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని బైక్ పార్కింగ్ కు స్థలం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నపించుకున్న పట్టించుకోలేదని, పార్కింగ్ స్థానం లేనందున సెక్యూరిటీ గార్డ్స్ దాడులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఆస్పత్రిలో పేషెంట్లు నిరుపేద కుటుంబాలు కలిగిన వారే అధికంగా వస్తుంటారని అటువంటి వారి దగ్గర ఆసుపత్రి ఆవరణంలో ఉన్న షాపుల్లో వస్తువులు అమ్మకపుదారులు నిలువు దోపిడీ చేస్తు అధిక ధరలు అమ్ముతున్నారని, అధికదారులు నియంత్రించాలని, వాటిపై పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు స్వామి బాబు, మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గా అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత ఈ యూనియన్ కు ఉన్నదని, ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించుకుంటామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ లో ఉన్న పరికరాల విషయంపై సూపర్డెంట్ గారి దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, జాన్ బాబు, మధు, శ్రీదేవి, రమణమ్మ, వెంకటేష్, భాగ్యలక్ష్మి, అప్పన్న, రాము, లోవ, పెంకె పద్మావతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**- భీమడోలు మండలం ఆగడాలలంకలో తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ మహేష్ కుమార్.**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం ఆగడాలలంకలో తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఆగడాలలంక ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రూ. 100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. బీమా సదుపాయంతో పాటు విద్య, వైద్యం వంటి సదుపాయాలు పార్టీ కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం అని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రాణాలు అడ్డుపెట్టి మరి కార్యకర్తలు పార్టీని గెలిపించారని ఎంపీ మహేష్ కుమార్ కొనియాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఏలూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక సభ్యత్వాలు పూర్తి చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతిగూడెం గ్రామంలో స్వర్గీయ కామ్రేడ్ పూనేం సత్యన్నారాయణ సంస్కరణ కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని నూతిగూడెం గ్రామంలో బుధవారం సిపిఎం సీనియర్ నాయకుడు స్వర్గీయ కామ్రేడ్ పూనేం సత్యన్నారాయణ సంస్కరణ కార్యక్రమంని, మండల సి పి ఎం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత. రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు.వెంకట్ స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి వి ఆర్ పురం మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పూణేం సత్యనారాయణ మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన ఉద్యమాలు మండల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు నిలబెట్టడం కోసం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఐటియుసి నాయకురాలు సిహెచ్ సీతామాలక్ష్మి, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, మాజీ ఎంపీపీసున్నం. నాగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, వి ఆర్ పురం సిపిఎం మండల నాయకులు పంకు. సత్తిబాబు, పులి. సంతోష్ కుమార్, కారం.సుందరయ్య, వడ్లాది రమేష్, పులి బుజ్జి, కుంజ నాగిరెడ్డి, జి లక్ష్మణరావు, సర్పంచులు కారం. బుచ్చమ్మ, వెట్టి.లక్ష్మి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరద భాదితుల సహాయార్థం ఓ ఎన్ జి సి రూ.15 లక్షల విరాళం

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




ఇటీవల సంభవించిన వరదల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగిన బాధితుల సహాయార్ధం రూ.15 లక్షల విరాళాన్ని ఓ ఎన్ జి సి వారు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రకటించారు. సదరు విరాళాన్ని ఈరోజు ఓ ఎన్ జి సి , ఈ ఓ ఎ , కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుపమ్ సక్సేన , సీనియర్ హెచ్. ఆర్ ఎగ్జిక్యూటివ్ అన్వర్ షాదాబ్, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామా రావు తో కలిసి కలెక్టర్ .షాన్ మోహన్ సగిలి కి అందచేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ సామజిక బాధ్యత తో వరద బాధితుల సహాయార్ధం విరాళాన్ని అందించడానికి రెడ్ క్రాస్ వంటి సంస్థ తో కలిసి ముందుకు వచ్చినందుకు ఓ ఎన్ జి సి అధికారులకు, రెడ్ క్రాస్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియచేసారు.

## యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి మోసగించిన యువకుడు అరెస్ట్

ప్రజాభూమి,టి.నరసాపురం

మండలంలోని వెలగపాడు గ్రామానికి చెందిన బొడ్డు వంశీ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా అనుభవించి తరువాత వివాహం చేసుకోనని మోసగించడంతో యువతి టి.నరసాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయక కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై జయ బాబు తెలిపారు

## తుఫాను నేపథ్యంలో వరిసాగు రైతులు అప్రమత్తంగా ఉండాలి. - మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తుఫాను నేపథ్యంలో రానున్న మూడు రోజులపాటు వరి సాగు రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వరి కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు సూచించారు. మండలంలోని నూతి రామన్నపాలెం, అచ్చియ్య పాలెం గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంట సాగు చేయు రైతులు తుఫాను వలన వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వరి కోతలు మూడు రోజులపాటు వాయిదా వేయ వలసినదిగా, ఇప్పటికే కోతలు కోసిన ధాన్యాన్ని సురక్షితమైన ప్రాంతాల్లో నిల్వ చేసుకోవలసినదిగా తెలిపారు.వర్షాల వలన దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవలసినదిగా సూచించారు. ప్రస్తుతం రబీ సీజను పంటలు వరి, మొక్కజొన్న, అపరాలు వంటి పంటలకు పంటల బీమా చేయించుకోవలసినదిగా, వరి పంటకు ఎకరాకి 500 రూపాయలు, మొక్కజొన్న పంటకి 483 రూపాయలు, అపరాలు మినుము పెసర పంటకిఎకరానికి 60 రూపాయలు చొప్పున ప్రీమియం కట్టాలని వివరించారు. పంటల భీమా డిసెంబర్ 15వ తేదీ లోపు ప్రీమియం స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా చెల్లించాలని అన్నారు. అనంతరం రైతులతో కలిసి వేరుశనగ పంటను పరిశీలించి, సాగు విధానంలో తగిన సలహాలు సూచనలు చేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్.హెచ్ 365 బిబి రహదారి నిర్మాణంలో మొదటి మార్కింగ్ నే అమలు చేయాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



నేషనల్ హైవే 365 బిబి రహదారి నిర్మాణంలో మొదట చేసిన సర్వేను, మార్కింగ్ నే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద కెవిపిఎస్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్ హెచ్ 365 బి బి రోడ్డు జీలుగుమిల్లి నుండి గుటాల వరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లుతెలిపారు. ఈ రోడ్డు మొదటి సర్వేలో ఇచ్చిన మార్కింగ్ మార్చడం జరిగిందని, రెండో సర్వే మళ్ళీ చేసి ఎస్సీ మాల పేట పై నుండి మార్కింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆర్థిక బలం లేని నిరుపేదలైన దళితుల ఇళ్లపై మార్కింగ్ మార్చారని, మొదట్లో చేసిన సర్వేని, ఆ మార్కింగ్ ని అమలు చేయాలని మళ్లీ రెండవ మార్కింగ్ ఇచ్చి దళితుల ఇళ్లపై రోడ్డు వేయొద్దని కోరారు. దళితులు ఇల్లు కట్టుకున్న భూమి పట్టా భూమిని సర్వే నెంబరు 147/1 పరిశీలించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఐటీడీఏ పీవో( ఇన్చార్జి ), జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఆఅర్జీని పరిశీలించి న్యాయం చేస్తానని, గ్రామంలో వాస్తవాలను పరిశీలించి, న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండిపిగింజ బాబురావు, వెంకటేశ్వరరావు, సిద్దిరాజు నాగార్జున, రమేష్, రాము, ఎం.వెంకటేశ్వరావు, బేబీ రమణ, సునీత, నాగవేణి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి


ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుపర్ సిక్స్ పథకాలను ఒక్కోటి అమలు పరుస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతుందని బిజెపి ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య అన్నారు. 10వ తరగతి, డిగ్రీ ఆపై చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న ఉపాధి పథకంలో పని చేస్తున్న, 100రోజులు పూర్తి చేసిన వారికీ కూటమి (కేంద్ర ప్రభుత్వం) ద్వార గ్రామీణ అభివృద్ధి శాఖచే 32 రకాల వృత్తులకు వంద రకాల శిక్షణ కల్పించి, తగిన సర్టిఫికెట్ తో పాటు ప్రైవేటు ప్రభుత్వం రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు బిజెపి ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, కూనవరం మండల అధ్యక్షుడు కరక పవన్, విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, ఉయిక రత్తయ్య, సొంది నాగేశ్వరావులు బుధవారం విఆర్పురంలోఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్ ని ఇస్తున్నారని, నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా టీచర్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. త్వరలోనే వరద బాధిత కుటుంబాలకు ఆయన పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని.అందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇల్లులు నిర్మిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## కనులవిందుగశ్రీలక్ష్మీచెన్నకేశవస్వామితెప్పోత్సవం.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.పట్టణ ప్రాంత వాసుల ఇలవేల్పు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం కార్తీకమాసం చిలుకు ద్వాదశి నాడు అంగరంగ వైభవంగా నిర్వ హించిన శాశ్వత ఉభయ దాతలు డాక్టర్ చెప్పల్లపల్లి కనకదుర్గ వారి కుటుంబీకులు స్వామీ వారి తెప్పోత్సవం లో ప్రత్యేక పూజలు చేసినశాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులుస్వామివారి తెప్పోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన స్వామి వారి భక్తులుఉత్సవ మూర్తులకు ముస్తాబు చేసి వేద వేద మంత్రాల ద్వారా మధ్య తెప్పపై ప్రతిష్టించిన అర్చకులుగాలిగోపురం ఎదురుగా ఉన్న వేణుగోపాలస్వామి గుడి వద్ద ఉన్న పుష్కరిణీలో విహరిస్తున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామివారుభక్తులు. దేవస్థానం ఈవో గులమారి శ్రీనివాస్ రెడ్డి పర్య వేక్షిం చారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనజరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినపట్టణ పోలీసులు

# చరిత్ర పుటల్లో కామవరపుకోట వాలీ సుగ్రీవుల గట్టు...

### వందల ఏళ్లుగా ప్రపంచానికి తెలియని రహస్యం
### వీరభద్ర స్వామి గుడికి గాదలు గట్టుకు స్వరంగ మార్గం ఉంది
### పాళీయ భాషలో లీపి పదిలం

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు





ఏలూరు జిల్లా, కామవరపు కోట,ఎన్నో చారిత్రక ప్రదేశాలు... ఎంతో ప్రాశస్త్యం కలిగి ఉన్ననూ కూడా చరిత్ర పుటల్లో ఎప్పుడో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి ఇప్పుడు ఎవ్వరి ఆదరణకు నోచుకోక వాలి సుగ్రీవుల గట్టు చరిత్ర మనుగడ కోల్పోతున్నదనే చెప్పుకోవాలి. అయితే అక్కడకు స్వయంగా వెళ్లి చూస్తే గాని ఇంత అద్భుతమైన చరిత్ర ఉందా ? అని ఆశ్చర్యపోక తప్పదు. ఏలూరు జిల్లాలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలకు 9 కిలోమీటర్ల దూరంలో వాలీ సుగ్రీవుల గట్టు ఉంది. కామవరపుకోట మండల కేంద్రానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలోనే పాతూరు గ్రామం చివరన ఈ గట్టు ఉంది. ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డుకు అనుకొని పర్లాంగ్ దూరంలో ఉంది.

**ఈ గట్టు ఎందుకంత అద్భుతం... ఎన్ని సంవత్సరాల చరిత్ర...**

కామవరపుకోట అగ్రభాగాన ఉన్న వాలీ సుగ్రీవుల గట్టు మహా అద్భుతంగా ఉంటుంది . గట్టు కింద భాగాన వాలి సుగ్రీవుల విగ్రహాలు ఉన్నాయి. వాలీ సుగ్రీవుల గట్టుకు ఎన్ని సంవత్సరాల చరిత్ర ఉందన్నది ఖచ్చితంగా ఎవ్వరూ చెప్పలేని పరిస్థితి. గ్రామ పూర్వీకులు... వారి తాత. ముత్తాతల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం కలియుగం ఉన్నప్పటి నుంచి ఈ గట్టు ఉందని చెప్పేవారు ఉన్నారు. గౌతమ బుద్ధుడి కాలంలోనే ఈ గట్టు చరిత్రకు బీజం పడిందని కూడా కొందరు చెపుతుంటారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గుంటుపల్లి బౌద్ధాలయాలతో కూడి ఉన్న మహా నాగ పర్వతంగా పిలవబడే గట్లు, కామవరపుకోటకు చెందిన కోటగట్టును మనోహర సుందర రూపాన్ని ఈ గట్టు పై నుండి ఆహ్లాదంగా వీక్షించవచ్చు.

**ఇక్కడ ఉన్న విగ్రహాలు ప్రత్యేకం.**


వాలీసుగ్రీవుల గట్టు కింద – వాలీసుగ్రీవుల ఏకశిలా విగ్రహాలు ఉన్నాయి. వాలీ, సుగ్రీవుడు ఇద్దరూ యుద్ధం చేసుకున్నట్టుగా ఇవి ఉంటాయి. తారా దేవి కోసం జరిగిన పోరాటంలో వాలీ, సుగ్రీవులు పరస్పరం తలపడిన సంగతి తెలిందే. ఇక్కడ కూడా వాలీ, సుగ్రీవుడు ఇద్దరూ ఎదురెదురుగా పోరాటం చేస్తున్నట్టుగా ఏకశిలా విగ్రహాలు ఉంటాయి. ఒక్కో విగ్రహం 8 అడుగుల ఎత్తుతో పాటు 3 అడుగుల మందంతో ఉంటుంది. ఇక గట్టుపైన ఏకరాతి మీద గర్మ్మత్మంతుడు విగ్రహం ఉంది. ఇది తారాదేవి గుడి కింది భాగంలో ఏక రాతిమీద ఉంది. ఇది 7 అడుగుల ఎత్తుతో పాటు 2 అడుగుల మందంతో ఉంది. పైన గుడిలో తారాదేవి అమ్మవారితో పాటు ఈ గుడిని ఆనుకునే రాముల వారి పాదాలు ఉన్నాయి.

**చరిత్రకు ఆనవాళ్ళనే చెప్పాలి.**

అలాగే ప్రథమ గుడి ( చీకటి గది)లో ద్వార పాలకులు జయ, విజయలుతో పాటు చీకటి గది లోపల ఉన్న మరో గదిలో గరుడ పీఠం ఉంది. ఈ గరుడ పీఠంపై విష్ణు విగ్రహం ఉందని పూర్వీకులు చెపుతుంటారు. అతి పెద్ద భారీ రాళ్ల మధ్యలో చీకటి గదితో పాటు ముఖద్వారాన్ని నాటి శిల్ప కారులు ఎలా చెక్కారో ఇప్పటకీ అర్థం కాదు.. అంత అద్భుతంగా ఉంటుంది. అయితే కొన్నేళ్ల క్రిందట వరకు ఇక్కడ కార్తీక మాసంలో ప్రతి మంగళవారం తిరునాళ్లు నిర్వహించేవారు. ఈ క్రమంలోనే పాతూరు గ్రామానికి చెందిన కొందరు భక్తులు బలుసు పోతయ్య , వుయ్యూరు రామకృష్ణ, ఘంటా రాఘవులు, వానరాసి వీరరాఘవులు తిరుమల తిరుపతి నుంచి రామలక్ష్మణ సీతాదేవి, ఆంజనేయ విగ్రహాలను తీసుకువచ్చి ప్రతిష్టించారు.

**అంతు పట్టని రహస్యం**

చీకటి గది లోపల గరుడ పీఠంపై ఎక్కువుగా నీరు ఉంటుంది. ఈ క్రమంలోనే వర్షపు నీటితో పాటు గబ్బిలాట పెంటతో గరుడ పీఠంపై ప్రతిష్టించిన రామలక్ష్మణుల విగ్రహాలు మునిగిపోయాయి. ఇక చీకటి గదిలో ఈ స్థలం ప్రాశస్త్యం తెలిపేలా శాసనం ఉంది. అది పాళీ భాషే అని ఎక్కువ మంది అధ్యయన కారులు.. పూర్వీకులు చెపుతూ ఉంటారు. ఇక తారదేవి గుడి.. ఇటు చీకటి గదిపైన గురుజు పీఠం ఉంది. నాలుగు వైపులా చతురస్రాకారం కోణంలో ఉన్న ఈ పీఠాన్ని కొందరు ఆగంతకులు గుప్త నిధుల పేరుతో కొన్నేళ్ల క్రితం తవ్వేసి ధ్వంసం చేశారు. అలాగే కింద ఉన్న ఏకశిలా విగ్రహాలు అయిన వాలీ సుగ్రీవుల విగ్రహాల కింద భాగంలో తవ్వేందుకు విఫలయత్నం చేశారు.





**కార్తీక మాసంలో ప్రతి మంగళవారం తిరునాళ్లు...**

ఇక కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఇదే మండలంలో ఉన్న గుంటుపల్లి ( జీలకర్రగూడెం) బౌద్ధ గుహల దగ్గర తిరునాళ్లు జరిగితే.. ప్రతి మంగళవారం వాలీసుగ్రీవ క్షేత్రంలో తిరునాళ్లు నిర్వహించేవారు. దివంగత బలుసు పోతయ్య గారు రెండు దశాబ్దాల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ వచ్చారు. మూడో మంగళవారం స్థానికంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు అప్పట్లో సెలవు కూడా ఉండేది. ఆయన అనంతరం కొందరు తాత్కాలికంగా కార్తీకమాసంలో పూజలు చేసినా ప్రభుత్వం వైపు నుంచి గాని.. ఈ క్షేత్రం వైపు శీతకన్ను ఉండడంతో అభివృద్ధికి నోచుకోక వెలుగులోకి రాలేదు. ఇక అప్పట్లో పిల్లలు లేని మహిళలు పైన తారాదేవి గుడి మెట్ల దిగువభాగంలో పానాచారాలు పడడం చేసేవారు. ముఖ్యంగా చరిత్ర ఆనవాళ్లకు సాక్ష్యంగా కామవరపుకోట ప్రసిద్ధిగాంచింది. పురాతనమైన కోటగట్టు, వీరభద్ర స్వామి వారి దేవాలయం, గుర్రాల చెరువు చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇక ఈ క్షేత్రం నుంచే అప్పట్లో కామవరపుకోటను పాలించిన రెడ్డి రాజ్యాన్ని కూలగొట్టేందుకు దుండగులు వాలి సుగ్రీవుల గట్టు నుంచే ఫిరంగులతో కామవరపుకోట గట్టుపై దాడి చేసిన ఆనవాళ్లు గురించి పూర్వీకులు చెబుతుంటారు. ఆ టైంలో తారాదేవి విగ్రహాన్ని కొంత పాక్షికంగా ధ్వంసం చేశారని చెపుతుంటారు.

**పునర్వైభవం గురించి పాతూరు యువకుల కృషి**

పునర్వైభవం గురించి పాతూరు యువకులు నడుంబిగించారు. గత రెండేళ్లుగా ఇక్కడ కార్తీక మాసంలో ప్రతి మంగళవారం పూజలు చేసి తిరునాళ్లు నిర్వహిస్తున్నారు. గట్టు కింద నుంచి పైకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేశారు. అలాగే మూడో కార్తీక మంగళవారం నిర్వాహకులు అఖండ అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. ఈ యేడాది కూడా మూడో మంగళవారం అయిన ఈ నెల 19న క్షేత్రంలో అఖండ అన్న సమారాధన ఉంది. ప్రభుత్వం నుంచి కనీసం గట్టుపైకి సరైన రహదారితో పాటు విద్యుత్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు ఈ క్షేత్రం అభివృద్ధికి సరైన చర్యలు తీసుకుంటే వందల ఏళ్లుగా మరుగున పడిన గొప్ప చరిత్ర వెలుగులోకి రావడం కోసం కృషి చేయాలని కోరుతున్నారు.

## ఇసుక మద్యం పైన ఎవరూ కల్పించుకోకూడదు.

### ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి నుంచి వివరాలు సేకరణ, అధ్యయనం: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
### ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి , ఏలూరు



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై వివరాలు సేకరించి అధ్యయనం చేస్తామన్నారు, గమనించిన అంశాలను క్రమం తప్పకుండా ముఖ్యమంత్రి, శాసనసభ ముందుకు తీసుకుని వెళ్తామని పోలవరం శాసనసభ్యులు బాలరాజు తెలిపారు. రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్నారు. శాసనసభ, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణా మాలపై సమావేశంలో చర్చించారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు హాజరై చాలా విలువైన విషయాలపై మార్గనిర్దేశం చేశారని తెలిపారు. మరి ముఖ్యంగా ఇసుక విధానం విషయంలో జోక్యం చేసుకుంటే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలని, అనవసర విషయాల జోలికి ఎవరూ పోవద్దని సూచించారన్నారు . ఇసుక, మద్యం విధానాలకు సంబంధించి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసే బాధ్యత ప్రజాప్రతినిధులపైనే ఉందని శాసనసభ్యులకు చెప్పారని అదే విషయాన్ని దిగువస్థాయి నాయకులు కూడా అర్థం చేసుకుని పాటించాల్సి ఉందన్నారు. ప్రతిఒక్కరు కూడా నూతన ఇసుక విధానాన్ని అధ్యయనం చేయాలని, వ్యవస్థాగతంగా ఏమైనా లోపాలు గుర్తిస్తే గనక తన దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వం, సీఎం ముందు పెడదామన్నారు. ఎమ్మెల్యేల సమావేశంలో పర్యాటకరంగం అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ జరిగిందన్న ఎమ్మెల్యే జీ వీ ప్రతి నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆయన సూచన మేరకు ఇకపైనా ప్రజలకు ఏం అవసరమో,ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి తప్పకుండా అసెంబ్లీనే వేదికగా చేసుకుంటామన్నారు.

## జమల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతులకు మోటార్ బోర్డు వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం




మండలంలోని రామ వరం గ్రామానికి చెందిన వ్యవసాయ మోటార్ బోర్డు మరమ్మత్తులకు గురి కావడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతులకు మోటార్ బోర్డును జమాల్ ఖాన్ ఆయన చేతుల మీదగా రైతులకు బుధవారం అందించారు. మోటారు మెయిన్ బోర్డు మరమ్మతుల కొరకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ను రామవరం గ్రామస్తులు మరమ్మత్తు బోర్డు విషయం తెలియ చేయగా, ఈ విషయంపై జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి తక్షణమే 60 వేల రూపాయల విలువగల వ్యవసాయ మోటార్ బోర్డు మెయిన్ పరికరాన్ని గ్రామస్తులకు అందించారు. అడిగిన వెంటనే రైతుల సమస్యలను తెలుసుకొని అన్నదాతలను ఆదుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చేసిన సహాయానికి ధన్యవాదాలు తెలుపుతూ వ్యవసాయానికి ఉపయోగపడే విద్యుత్ మోటారు వితరణ చేసినందుకు జమాల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామస్తులు గొర్రె రామారావు, కోర నాగేశ్వరరావు, బొగ్గ సీతారాములు, గొర్రె రాజు, కూర బిక్షం, గొర్రె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారిగూడెంలో జీవో నెంబర్ 3 పై అవగాహన కార్యక్రమం

### ప్రభుత్వం జీవో నెంబర్ 3 పై స్పష్టత ఇవ్వకపోతే అసెంబ్లీ ముట్టడికైనా సిద్ధం

ప్రజాభూమిబీ వి.ఆర్.పురం.



మండలంలోని తెల్లవారిగూడెం గ్రామ ప్రజలు, నిరుద్యోగులతో, బుధవారం ఆదివాసి ఉద్యోగ జే ఏ సి నాయకులు జీవో నెంబర్ 3 పై అవగాహన కార్యక్రమంని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నిరుద్యోగ సభ్యులు సోడి చందు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రద్దు కావడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి యువతీ యువకుల భవితవ్యం చిన్నాభిన్నమవుతుందని, ఎన్నికల సందర్భంగా అరకు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తానని చెప్పిన హామీని గాలికి వదిలేసి మౌనం వహించడం సరికాదు అని అన్నారు. ఇప్పటివరకు ఆదివాసీ నిరుద్యోగులు ప్రతి ఒక్క ఆదివాసి ఎమ్మెల్యేకి, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి, ప్రతి ఐటీడీఏ పిఓ కి, అలానే కలెక్టర్ కు కూడా ఈ విషయాన్ని తెలియజేసి ఉన్నాము కానీ ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరం అని తెలిపారు. ఆదివాసీల ఓట్లతో గద్దెనెక్కిన ఎమ్మెల్యేలు కూడా ఆదివాసి హక్కులపై గళం విప్పట్లేదని కాబట్టి ఆదివాసి సమాజమంతా భవిష్యత్తులో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇలా గిరిజన హక్కులు ఒక్కొక్కటి కాల రాసుకుంటూ పోతే భవిష్యత్తులో ఆదివాసి సమాజమే ప్రశ్నార్థకంగా మారుతుందని, ఆదివాసీల గురించి ఆనాడు ఈ ప్రాంతంలో ఆదివాసీలు ఉండేవారని పుస్తకంలో చదువుకునే రోజులు వస్తాయని, ఆదివాసి హక్కులను కాల రాయాలని చూస్తున్న ఎవరినైనా ఆదివాసి సమాజమంతా ఏకమై వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఆదివాసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ పై స్పష్టత ఇవ్వాలని లేకపోతే భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని, అవసరమైతే అసెంబ్లీ నైనా ముట్టడించడానికి ఆదివాసి సమాజాన్ని మేల్కొల్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. 5వ షెడ్యూల్ ఏరియాలో గిరిజన ప్రజలకు 6% రిజర్వేషన్ కల్పించి మా ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తుందని చెప్పుకోవడం ఆస్యాస్పదంగా ఉందని అన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయకుండా ఆదివాసీల జేఏసీ నిరుద్యోగ ఉద్యోగాలు ఆదివాసులకు కల్పించడం సాధ్యం కాదని కాబట్టి వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, ప్రభుత్వం ప్రకటించే మెగాడీఎస్సీలో కచ్చితంగా ఏజెన్సీ పోస్టులు ఏజెన్సీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని. ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని, ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే భవిష్యత్తు ఉద్యమాలకు ఆదివాసీ సమాజమంతా సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంధం. రాజు, నిరుద్యోగులు పులి. అశోక్, ముత్యాల. రెడ్డి, విశ్వంత్ కుమార్, తెలవారిగూడెం గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గొల్లప్రోలులో గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి, గొల్లప్రోలు



భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గొల్లప్రోలులోని మలిరెడ్డి సరస్వతి శాఖా గ్రంథాలయంలో 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14న గ్రంథాలయ వారోత్సవాలను నగర పంచాయతీ కమిషనర్ టి రవికుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. 10 గంటలకు నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు కుర్ర నారాయణరావు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా విచ్చేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 15న పుస్తక ప్రదర్శన,16న వ్యాస రచన పోటీలు,17న రచయితల సందేశాలు, కవి సమ్మేళనం,18న చిత్రలేఖనం పోటీలు,19న మహిళా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కె వి వి సత్యనారాయణ,డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ రెడ్ల శేషగిరిరావు విచ్చేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు కుర్ర సుదర్శన కుమారి మెమోరియల్ రీడింగ్ హాలులో నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో విచ్చేసి గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# యర్రవరంలో శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద మహా అన్న సమారాధన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద గ్రామ టీ డి పి నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వితరణ చేపట్టారు.భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అన్న సమారాధన లో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న సంతర్పణలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవలందించారు.అయ్యప్ప భక్తులకు,స్వామి భక్తులకు ప్రత్యేక కౌంటర్లలో భక్తి శ్రద్ధలతో అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీరుకొండ సత్యనారాయణ, టీడీపీ నాయకులు జ్యోతుల పెదబాబు,బొదిరెడ్డి గోపీ, మూది నారాయణ స్వామి,జిగటాపు సూరిబాబు,ఎన్డిఏ కూటమి నాయకులు అధిక సంఖ్యలో పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ రాజ రాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నవై. సి. పి నేత మురళీ కృష్ణంరాజు

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు మురళీ కృష్ణంరాజును సాదరంగా ఆహ్వానించారు.ఆలయం వద్ద నిర్వహిస్తున్న తృతీయ సప్తాహ మహోత్సవాన్ని మురళీ కృష్ణంరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని,గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలుగా పేరొందాలని,మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వల బాబులు, దొరబాబు,నానిపల్లి చంటిబాబు,కోలా తాతబాబు,బొల్లు తాతీలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన భోజనాలు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం రామ చంద్రపురం గ్రామంలో జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మల పల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వన సమారాధన భోజనాలు జరిగాయి.కార్తీక ద్వాదశి సందర్భంగా రామచంద్రపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ పొలంలో ఉసిరి చెట్టు దగ్గర అయ్యప్ప స్వాము లకు, శివ స్వాములకు,జనసేన కార్యకర్తలకు,నాయకులకు, గ్రామ ప్రజలకు వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తుమ్మలపల్లి సాయిచందు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు,శివ స్వాములు,జనసేన కార్యకర్తలు నాయకులు భారీగా హాజరయ్యారు.

# కష్టపడ్డ వారికి టిడిపి పదవులు

## తెలుగుదేశం పార్టీలో అలుపెరగని పోరాటం చేసిన సీనియర్ నాయకుడుకి రాష్ట్ర డైరెక్టర్ పదవి వరించింది

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పీ తిమ్మాపురం తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా అలుపెరగని పోరాటం చేసిన నమ్మకస్తుడు బర్ల అప్పారావుకి డైరెక్టర్ పరువు వరించింది.మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అడుగుజాడల్లో నడిచే వ్యక్తి నిత్యం ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం పాటుపడే మంచి వ్యక్తిగా పి తిమ్మాపురం లొ గ్రామంలో మంచిగుర్తింపు తెచ్చుకున్న బర్లప్పారావు ఈ రోజున కూటమి ప్రభుత్వంలో బర్ల అప్పారావుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కీ ప్రియ శిష్యుడైన సీనియర్ నాయకుడు బర్ల అప్పారావుకి కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన అయినారు. పి తిమ్మాపురం గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు టిడిపి కార్యకర్తలు నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేసిన జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం

## భారీగా కార్లలో ఇర్రిపాక వెళ్లిన ఆర్యవైశ్య ప్రముఖులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేటకు చెందిన కొత్త కొండబాబుకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీగా కార్లలో బయలుదేరి ఇర్రిపాక వెళ్లారు. ముందుగా జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులి అర్పించి అనంతరం జగ్గంపేట మండలం ఇర్రి పాక వెంకటేశ్వర స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఘనంగా సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈనెల 17వ తేదీన జరిగే ఆర్యవైశ్య మన సమారాధనకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎప్పుడు ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు నిచ్చే ఎమ్మెల్యే ఇప్పుడు రాష్ట్రస్థాయిలో మా కమ్యూనిటీని గుర్తించడం కొండబాబుకు రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇవ్వడం చాలా ఆనందదాయకంగా ఉందని అదే విధంగా ఈనెల 17వ తేదీ ఆర్యవైశ్య వన సమారాధనలో ఆయనను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆయనను ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. కొత్త కొండబాబు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఎప్పుడూ పనిచేసే ఎమ్మెల్యే నెహ్రూ నాకు ఈరోజు రాష్ట్ర వైశ్య డైరెక్టర్ పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆయన ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం బోర్డు నెంబర్ గా పనిచేశానని రాష్ట్ర స్థాయిలో టిడిపి ఆర్యవైశ్య అధికార ప్రతినిధిగా పనిచేయడం జరిగిందని ఆయనకు గౌరవం తెచ్చే విధంగా ఈ పదవికి వన్ని తెచ్చే విధంగా పనిచేస్తానని ఆయన ఆశీస్సులతోనే రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగానని ఆయన అన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అటువంటి నాయకుడితో పని చేయటం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం ప్రముఖులందరూ పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం, ఎమ్మెల్సీ ఓటింగ్ నమోదు వేగవంతం చేయాలి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం లో వెనకబడ్డామని నియోజవర్గం వ్యాప్తంగా 60,000 సభ్యత నమోదు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా మండల అధ్యక్షులు బాధ్యత తీసుకుని క్లస్టర్ ఇన్చార్జిలు తో కలిసి గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేపట్టాలని సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా వస్తుందని దానితోపాటు ప్రభుత్వం ఇచ్చే చంద్రన్న భీమా 10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు అందుతుందని తెలియజేశారు. అదేవిధంగా మనకు బాగా కావలసిన పే రాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మనమే పోటీ చేస్తున్నామని చంద్రబాబు నాయుడు దగ్గర నుండి సీటు కూడా తెప్పించడం జరిగిందని కాబట్టి పదివేల పట్టబద్రుల ఓట్లు నమోదు చేయించి రాజశేఖర్ గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి వార్డుల్లో అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో మున్సిపాలిటీలో తెలుగుదేశం వార్డుల్లో ప్రతినిత్యం వహిస్తున్న వార్డుల్లో ఎక్కడ పని జరగట్లేదని అధికారులు వివక్ష చూపిస్తున్నారని టిడిపి కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కనకారావు కు వినతి పత్రం అందించారు. గత వైసిపి గవర్నమెంట్ లో వైసిపి వార్డులో మాత్రమే అభివృద్ధి జరిగాయి ప్రభుత్వ అధికారులు వివక్ష చూపించారు. టిడిపి గెలుపొందిన వార్డుల్లో ఏ పనులు జరగలేదని కమిషనర్ దృష్టి తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో కూడా అదే కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేయనప్పుడు టిడిపి కౌన్సిలర్లు ప్రాథమిక నిత్యం వహిస్తున్నారు వార్డుల్లో ప్రజలనుండి పనులు ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకుని వెళ్తామని పిఠాపురం ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా దృష్టికి తెలిపారు.అధికారులు ఇప్పటికైనా వారు తీరును మార్చుకుని వివక్ష లేకుండా పనులు చేయాలని కోరారు. ప్రభుత్వం మారిన అధికారులు సహకరించకపోవడం వల్ల పనులు చేయలేని పరిస్థితులు ఏర్పడిందని ఇటువంటి విధానాలకు అభివృద్ధి పనులకు అందరికీ సమానంగా ఉండేలాగా చేయాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరం నగేష్ రాయుడు శ్రీనుబాబు పంపన బోయిన అన్నపూర్ణ కోళ్ల బంగారు బాబు నల్ల శ్రీను తదితరులు ఉన్నారు.

# ఆదిత్య లో శ్రీ సహస్ర చండీ యాగం





ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆవరణ లోని ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సహస్ర చండీ యాగం బుధవారం శ్రీ సాయి కోఠి నామ లిఖిత మహాయజ్ఞ స్థూపం ఏర్పాటు జరిగినది. విద్యార్థుల అందరూ తాము రాసిన సాయి కోటి రచన పుస్తకాలు స్థూపం లో ఉంచడం జరిగింది.చతుర్వేద పారాయణ పురస్సర ,రుద్రాభిషేకం, చండీ హెూమం,చండీ పారాయణ,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోష తో మర్మోగి%శీ%ది.ఈ కార్యక్రమం లో ఆదిత్య యాజమాన్యం కుటుంబ సభ్యులు డా నల్లమిల్లి శేషా రెడ్డి దంపతులు, డా నల్లమిల్లి సతీష్ రెడ్డి దంపతులు, ఆదిత్య సిబ్బంది భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల్లో సూచనలు

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం బొర్రంపాలెం, మల్లేపల్లి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ,అనుబంధ రంగాల్లో సలహాలు, సూచనలు అందించడం ప్రస్తుతం ప్రభుత్వం చే అమలు పరిచే రైతు సంక్షేమ పథకాలను తెలియపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. రబీ-24-25 గాను పంట బీమా రైతులే స్వయంగా తమ పంట సాగు భూమి పట్టా, ఆధార్, బ్యాంక్ బుక్ ల జెరాక్స్ కాపీలతో దగ్గర లోని మీ సేవలో నమోదు చేయించుకుని రశీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ కనకయ్య, విఏఏ హరీష్, రైతులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామికి శేష వాహనంపై గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి వార్షిక కళ్యాణ వేడుకలకు సందర్భంగా స్వామి వారి కళ్యాణ ఉత్సవ విగ్రహాలను శేష వాహనంపై ఉంచి గ్రామోత్సవం జరిపించారు. ఆలయం వద్ద నుండి పెద్ద బజారు, కోటగుమ్మం సెంటర్, సినిమా సెంటర్ మీదుగా తిరిగి ఆలయం వరకు ఈ గ్రామోత్సవం సాగింది. దారి పొడవునా మహిళలు స్వామికి హారతులు అందించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విజయ జనార్ధనాచార్యులు పూజాదికాలు జరిపించగా, కార్యనిర్వాహణాధికారి నున్న శ్రీరాములు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దేవస్థానం సిబ్బంది సత్యనారాయణ, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాస్, శ్రీరాం మోహన్, కొల్లూరి లక్ష్మీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకానికి వెళ్లి వ్యక్తి మృతి





ప్రజా భూమి కోటనందూరు

కోటనందూరు మండలం బొద్దవరం గ్రామంలో ఇసుక తవ్వకానికి ఎడ్ల బండితో తాండవ నదిలోకి దిగి కొత్తపల్లి అప్పలనాయుడు మృతి చెందాడు. ఈ ఘటనలో ఒక ఎద్దు కూడా చనిపోయింది. కోటనందూరు ఎస్సై రామకృష్ణ తుని ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారని ఎస్సై తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన భక్తులు కార్తీక్ మాసం సందర్భంగా తెల్లవారుజామున నగర సంకీర్తన లోని భక్తులంతా భజనలతో నిర్వహించారు. అనంతరం కార్తీక పూజలు మండల గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివనామస్వరాలతో మారు మ్రోగుతున్నాయి . అందులో భాగంగా గ్రామంలో అందరూ సుభిక్షంగా ఉండాలని భక్తులు ఉదయాన్నే తల స్నానాలు ఆచరించి అఖండ జ్యోతిని వెలిగించి పాదయాత్ర నిర్వహించారు. సాయంత్రం శివాలయాల్లో ఆ కండ దీపారాధన వెలిగించి శివలింగార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# ఎ పి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ కృష్ణ రంగారావుకి శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఎ పి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమితులైన సుజయ కృష్ణ రంగా రావు కి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి అరణ్య భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో ఆయన సుజయ కృష్ణ రంగారావు ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాభూమి



## పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం ఎప్పుడు మంచి స్థానం కల్పిస్తుంది !

### డా. చప్పిడి వెంకటేశ్వరరావు.

### శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికపట్ల పలువురు హర్షం.

ప్రజాభూమి, రామచంద్రపురం.



పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన ప్రతీ ఒక్కరినీ తెలుగుదేశం పార్టీ మంచి స్థానం కల్పిస్తుందని కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న విడుదల చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు అయిన డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు అభిమానులు పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నేత యనమల రామకృష్ణుడు, పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ సిటీ నియోజకవర్గం శాసనసభ్యులు వనమాడి కొండబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు లకు చప్పిడి ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేషనల్ లెవెల్ కి ఎంపికైన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థి హాసన్ !

ప్రజాభూమి, రామచంద్రపురం.



మోడరన్ జూనియర్ కాలేజీ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ హాసన్ నేషనల్ లెవెల్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హాసన్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా జి. వి. రావు మాట్లాడుతూ.. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటిల్లో మూడవ స్థానం సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి టీమ్ లో హాసన్ ఒక ప్లేయర్ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున నేషనల్ లెవెల్ కి ఎంపికైన హాసన్ ఈ నెల 19నుండి జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. నేషనల్ లెవెల్ లో హాసన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని ఈసంధర్బంగా రావు ఆకాంక్షించారు.

## ఇండస్ట్రియల్ టూర్ లో పాల్గొన్న లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ బీకామ్ విద్యార్థులు

ప్రజాభూమి, రామచంద్రపురం



ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ బీకామ్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలోని కో కో కోలా బాటిలింగ్ యూనిట్ సోమవారం సందర్శించారు. ఈ సందర్బంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి. వి. రావు మాట్లాడుతూ పరిశీలన సామర్థ్యం పెంపుదలకు, విద్యార్థుల్లో అత్యుత్తమ వ్యాపార నైపుణ్యాల పెంపుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ డిగ్రీ కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి కామర్స్ డిపార్ట్మెంట్అధ్యాపకులు జి. మాణిక్యం, వి. రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి హెచ్ పి ఆద్వర్యంలో హైందవ శంఖారావం సమావేశం!

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం ముచ్చిమిల్లి రోడ్ లో గల సాయిబాబా గుడి కళ్యాణం మండపం ఆవరణలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం సమావేశం నిర్వహించారు. దేవాలయాల నిర్వహణ బాధ్యతను హిందువులకే అప్పగించాలనే ప్రధాన డిమాండ్ తో దేశవ్యాప్త ఉద్యమంలో బాగంగా విశ్వహిందూ పరిషత్ ( విహెచ్ పి ) నిర్వహిస్తున్న తరుణంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభ 2025 జనవరి 5 వతేదీన విజయవాడ వద్ద గన్నవరంలో లక్షలాది మంది హిందువులతో నిర్వహించబడనున్న కార్యక్రమాకి సంబంధించిన కరపత్రం రామచంద్రపురంలో ఈసంధర్బంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామచంద్రాపురం ఖండ నిర్వహణ జట్టును గోదావరి విభాగ సంఘ ప్రచారక్ సోమశేఖర్ ప్రకటించినారు .కన్వీనర్గా చెరుకుపల్లి గణేష్ శర్మ, కో కన్వీనర్గా,ఎ.వి. హనుమంత రావు , బాధ్యతలు వహించగా నిర్వహణ జట్టు నియమించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ,ఆర్ ఆర్ ఎస్ , బజరంగ్ దళ్, హైందవ సైన్యం, ధర్మవీర్ వివిధ హైందవ సంఘాల సభ్యులు పాల్గొన్నారు .

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన భోజనాలు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వన సమారాధన భోజనాలు జరిగాయి.కార్తీక ద్వాదశి సందర్భంగా రామచంద్రపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ పొలంలో ఉసిరి చెట్టు దగ్గర అయ్యప్ప స్వాములకు,శివ స్వాములకు,జనసేన కార్యకర్తలకు,నాయకులకు, గ్రామ ప్రజలకు వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ మరియు తుమ్మలపల్లి సాయిచందు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు,శివ స్వాములు,జనసేన కార్యకర్తలు నాయకులు భారీగా హాజరయ్యారు.

## కూరగాయలు పండించే రైతులకు సాగు పద్ధతి లో మెలుకువల పై నీటి యాజమాన్యం వ్యవసాయం పై అవగాహనా..

### జిల్లా మైనర్ ఇరిగేషన్ అధికారి ఎ. దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కూరగాయలు పండించే రైతులకు సాగు పద్ధతులు , మెళకువలు, అధిక దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం వ్యవసాయ పద్ధతుల పై డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్ విధానం, షేడ్ నెట్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా మైనర్ ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గేష్ తెలియ చేశారు.బుధవారం కూరగాయలు పండించుటకు మెళకువలు, అధిక దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలపై కాట వరం రైతులతో గ్రామములో అవగాహనా సదస్సు నిర్వహించి, క్షేత్ర స్థాయిలో పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమం మార్కెటింగ్, ఉద్యానవన శాఖ సంయుక్తముగా నిర్వహించినట్లు దుర్గేష్ తెలియ చేశారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఇతర అంశాలపై అవగాహనా కొరకు సదస్సు నిర్వహించడమైనదన్నారు.మైక్రో ఇరిగేషన్ యొక్క సబ్సిడీ కింద సన్నకారు మరియు చిన్న రైతులు చేయూత నివ్వడం జరుగుతోందన్నారు.బిందు సేద్యం యూనిట్స్ చిన్న సన్నకారు రైతులకి 90 శాతం సబ్సిడి కింద రెండూ హెక్టార్ల విస్తీర్ణం వరకు గరిష్టంగా రూ.2 లక్షల 18 వేల రూపాయల సబ్సిడీ పరిమితి రాష్ట్ర వ్యాపితంగా అమలు చేస్తుండగా, కోస్టల్ ప్రాంతంలోని ఇతర మధ్యస్థ %ు% పెద్ద రైతులు వర్గంతో సంబంధం లేకుండా 50 శాతం సబ్సిడి కింద 2 నుంచి 5 హెక్టార్ల విస్తీర్ణం కు గరిష్టంగా రూ.3 లక్షల 9 వేల రూపాయల సబ్సిడీ పరిమితితో యూనిట్స్ ఏర్పాటుకు అవకాసం ఉందన్నారు. స్ప్రింక్లర్ ఇరిగేషన్ యూనిట్స్ చిన్న సన్నకారు రైతులకి 55 శాతం సబ్సిడి కింద 40 సెంట్ల నుంచి రెండూ హెక్టార్ల విస్తీర్ణం వరకు రైతులకు, మధ్యస్థ %ు% పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడి కింద 2 నుంచి 5 హెక్టార్ల విస్తీర్ణం గల రైతులకు యూనిట్స్ ఏర్పాటుకు అవకాశం ఉందని దుర్గేష్ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏ డీ ఎమ్. సునీల్ వినయ్, మండల మైక్రో ఇరిగేషన్ అధికారి శైని , రైతుబజారుకు వొచ్చే కూరగాయలు పండించే రైతులు, ఎస్టేటు అధికారులు, ఉద్యానవన , మైక్రో ఇరిగేషన్ మార్కెటింగ్ , అధికారులు పాల్గొన్నారు.

## కలువచర్ల గ్రామ సభ లో 15 అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాయుడు



ప్రజా భూమి రాజానగరం



కలవ చర్ల గ్రామ సభకు హాజరైన జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు కలవ చర్ల గ్రామ సభలో 15 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు.బుధవారం రాజానగరం మండలం కలవ చర్ల గ్రామ సభకు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, గ్రామ సభలో ఆర్ వో ఆర్ నిమిత్తం నాలుగు అర్జీలు , భూముల సర్వే కోసం 11 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు వొచ్చిన అర్జిలలో కొన్నిసహసంబంధం సవరణ కొరకు (ఆర్ వో ఆర్) గ్రామానికి చెందిన చప్పిడి భవానీ సర్వే నెంబర్ 575 /2 ను సర్వే నెంబర్ 576 , 575 గా మార్పు కొసం కోరుతూ అర్జీ అందచేశారు. గ్రామానికి చెందిన ఆదం శ్రీహరి కి చెందిన సర్వే నెంబర్ 494 / ఏ71 లో ఉన్న 50 సెంట్ల భూమి విస్తీర్ణం కొలతలు 49 సెంట్ల గా ఉందనీ, సరి చేయవలసి నదిగా కోరియున్నారు.ఈ గ్రామ సభలో రాజనగరం తాసిల్దారు లావణ్య, రెవిన్యూ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

## నన్నయలో ఘనంగా గిరిజన స్వావలంబన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో బుధవారం గిరిజన స్వావలంబన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, వనవాసి కళ్యాణ ఆశ్రమ్ జాతీయ సలహాదారులు పి.స్వామి యాజులు, ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఆర్.ఎస్.వరహాలదొర హాజరై జ్యోతిప్రజ్వలన చేసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆదివాసీలు కీలక పాత్రను పోషించారని అన్నారు. ముఖ్యంగా "బిర్సా భగవాన్" భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడుగా జానపద నాయకుడుగా, ఆంగ్లేయ పాలకుల పాలన నుండి భారతదేశాన్ని విముక్తపోరాటాలు చేసిన యోధులుగా నిలిచారని అటువంటి మహనీయున్ని స్మరించుకుంటు విశ్వవిద్యాలయంలో చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. వనవాసి కళ్యాణ ఆశ్రమ్ జాతీయ సలహాదారులు పి.స్వామి యాజులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసినది గిరిజనులే అని, తరువాత కాలంలో మిగిలిన ప్రాంతాల్లో ఉద్యమాలు సాగాయని అన్నారు. ఈ పోరాటలలో ముఖ్యమైన పాత్రపోషించిన భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జాతీయ గిరిజన స్వావలంబన దినోత్సవంగా 2021లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. బిర్సాముండా ఉద్యమంతో పాటు గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్రను పోషించారని, వారి వారసులుగా నేటితరం యువత దేశ సంస్కృతి పరిరక్షణకు పాటుపడాలన్నారు. ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు మాట్లాడుతూ ఐ.సి.ఎస్.ఎస్.ఆర్. ప్రోజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 2014లో విశ్వవిద్యాలయ కళాశాల ఏర్పాటు అయిందని, నాటి నుండి నేటి వరకు గిరిజన సంస్కృతి, సాంప్రదాయలు, జీవన విధానాలు మెరుగుపరచే విధంగా అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించామని చెప్పారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఆర్.ఎస్.వరహాలదొర గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడమే నిజమైన వారసత్వ సంపద అని, దానిలో భాగంగానే విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వచ్చే నెలలో విశ్వవిద్యాలయంలో గిరిజన సంస్కృతిపై పెద్దఎత్తున సదస్సు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించామని చెప్పారు. సదస్సు నిర్వహణకు సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సచివాలయం సేవలు ప్రశంసనీయం

### పిఆర్ కాలేజీ మెయిన్ రోడ్ గేటు తెరుస్తున్నారు పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




టిటిడిసెంటర్ నుండి మెయిన్ రోడ్ వైపుకు పిఆర్ బాలుర హైస్కూ ల్ జూనియర్ కళాశాల ఒకేషనల్ సైన్స్ సెంటర్ వున్న ప్రాంగణాల మెయిన్ రోడ్ ప్రవేశ గేటుకు గత కరోనా లాక్ డౌన్ నుండి రెండేళ్లుగా తాళాలు వేయడం వలన విద్యార్థులకు ఉద్యోగులకు ఎదురవుతున్న ఇబ్బందులను పౌర సంక్షేమ సంఘం కో కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ సభ్యుడు పులి సతీష్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. స్పందించిన యంత్రాంగం ప్రభుత్వ వేళల ప్రకారం గేటు తెరిపించే ఏర్పాట్లు కొనసాగిస్తున్నందుకు పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు ప్రజల తరపున ధన్య వాదాలు తెలిపారు. సచివాలయం అధికారు లు నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ సంభందిత విద్యాశాఖ స్పందించి ప్రాంగణం మార్గాన్ని సుగమం చేసారన్నారు. ఇంజ నీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు వహించి మెయిన్ రోడ్ గేటు నుండి టిటిడి సెంటర్ గేటు వరకు 4విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో చీకటి లేకుండా రక్షణ కల్పించాలని కోరారు. గంజాయి మత్తు పదార్థాలు బహిరంగం గా మద్యం సేవించే అసాంఘిక శక్తులు రాత్రి వేళల్లో ఇక్కడిప్రాంగణం లోపలికి చేరుతున్న దుస్థితి వుందన్నారు. అక్కడి వాచ్ మెన్ లు భయాందోళనలతో డ్యూటీ చేయాల్సి వస్తున్నదన్నారు. పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా అరికట్టాలని కోరారు. కాలేజీ యాజమాన్యాల ద్వారా సి సి కెమేరాలు ఏర్పాటు చేయించాల న్నారు. ప్రజావిజ్ఞప్తులపై కలెక్టర్ ఆదేశాల మేరకు సంభందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్పందిస్తున్న సచివాలయం అధికారులు సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్నారు.

## దొంగల నుంచి 600 సెల్ ఫోన్లు రికవరీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



దొంగలించబడిన,పోగొట్టుకున్న 600 సెల్ ఫోన్లను రికవరీచేసినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.బుధవారం కాకినాడ ఎస్పీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు రికవరీ చేసిన వాటిలో ఇదే అత్యధికమని,కాకినాడ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న " మొబైల్ ట్రాక్ కాకినాడ" పోలీసు విశేష స్పందన వచ్చిందన్నారు. ఫోన్లను బాధితులకు అప్పగించారు.

ప్రజాభూమి



## ఏపీ మెడికల్ సర్వీస్ ఇన్ఫాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన బిజెపి ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారావు మంగళగిరిలో ఏపీ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస రావుని కలిసి మార్కాపురం నియోజక వర్గంలో ఉన్న ప్రభుత్వ వైద్య శాలలపై సమగ్ర నివేదికసమర్పించారు. ఈసందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని జిల్లాస్థాయిప్రభుత్వ వైద్యశాల ఉన్నప్పటికీ గతంలో కంటే ఓపీలు గణనీ యంగా పెరగటంవల్లవైద్యశాలలో సౌకర్యాలు సరిపోవటం లేదు అని వైద్యశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని సూచించారు. పొదిలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని, అదేవిధంగానియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్య శాలలో కూడా ఇన్ఫాస్ట్ ట్రక్చర్సమకూర్చాలనివిన్నవించారు. అలానే మీరుమార్కాపురం నియోజక వర్గంలో ఉన్నటు వంటి ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి వైద్యశాలలు అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.

## ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగనివ్వం.

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఏలూరు టిడిపి అధ్యక్షుడు గన్ని.

ప్రజాభూమి, వేలేరుపాడు.



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు త్యాగాలు చేస్తున్న ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగదని, ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తామని ఏలూరు పార్లమెంటు సభ్యుడు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను, ఇతర సమస్యలను, ఎంపీ పుట్టా దృష్టికి, ఏలూరు పార్టీ అధ్యక్షుడు గన్ని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మండలంలోని జగన్నాధపురం లో ఇంటి విలువలకు సంబంధించి 140 పేర్లు తొలగించడం ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పెదవాగు ప్రాజెక్టు కట్ట తెగిపోవడం వలన మండలంలోని మేడిపల్లి, రామవరం పంచాయతీలలో నివాసాలు కొట్టుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, పంట పొలాల్లో ఇసుకమేటల వలన రైతులకు జరిగిన నష్టాన్ని వివరించినట్లు తెలిపారు. గృహాలు కొట్టుకుపోయిన బాధితులకు, పంట పొలాల్లో ఇసుక మేట వేసిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. పెదవాగు ప్రాజెక్టు మరమ్మతు చేసి, రైతులను తద్వారా వ్యవసాయాన్ని ఆదుకోవాలని అన్నారు. ముంపు మండలాల ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, తగిన న్యాయం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు రాష్ట్ర ఎస్ టి సెల్ కార్యదర్శి గొంది నాగేశ్వరరావు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ కురుమేళ్ళ సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు మండల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పై మరియు మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఇంటి విలువలకు సంబంధించి 140 పేర్లు తొలగించడం పై మరియు పెద్దవాగు ప్రాజెక్ట్ కట్ట తెగిపోవడం వలన మండలంలో మేడేపల్లి రామవరం పంచాయతీలో గృహాలు కొట్టుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, మరియు పంట పొలాల్లో ఇసుక మేటలు వలన రైతులకు జరిగిన నష్టాన్ని వివరించి వారికి నష్టపరిహారం అందించాలని,అదేవిధంగా పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేసి రైతన్న ఆదుకోవాలని,మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మరియు ఏలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కలిసి మండలంలోని సమస్యలను వివరించడం జరిగింది. వారు స్పందిస్తూ ముంపు మండలాల సమస్యలను సీఎం నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు త్యాగాలు చేస్తున్న ఏ ఒక్క నిర్వాసితుడకి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి గొంది నాగేశ్వరావు, నాయకులు కొమ్మన వెంకటేశ్వర రావు, కరటూరి రాధాకృష్ణ, కురుమేళ్ళ సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలన్నీ అందించేందుకు కృషి.

### ఐటీడీఏ పీవో (ఎఫ్ఎసి), జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం

ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తగిన కృషి చేస్తున్నట్లు కోట రామచంద్రపురం ఐటీడీఏ పీవో(ఎఫ్ఎసి), జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుంచి ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తున్న నేపథ్యంలో ఇంచార్జి ఐటీడీఏ పీ.వో గా కూడా పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టిన ధాత్రిరెడ్డి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాలలో బాల బాలికలకు పుస్తకాలప్రదర్శన కొరకు మొబైల్ బోధి బస్సును ఏర్పాటు చేసి బోధి బస్సు ద్వారా పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం బుట్టాయిగూడెం మండలం రెడ్డిగూడెంలో బోధి బస్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో చిన్న పిల్లలకు మొబైల్ బస్సు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసి సదరు పుస్తకాలలో ఉన్నటువంటి విషయాలను గురించి బాల బాలికలకు తెలియ చేసి చిన్న పిల్లలకు అర్థమయ్యే బాషలో పుస్తకాల్లో ఉన్న చిన్న చిన్న కథలు గురించి జెసి పి. దాత్రి రెడ్డి , జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , జాయింట్ కలెక్టర్ చిన్న పిల్లలతో మమేకమై వారితో వారి యొక్క ఆశయాలను గురించి ప్రతి ఒక్క బాల బాలికను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెం గ్రామ కాపురస్తులు కొంతమంది వారి గ్రామంలో స్కూల్ నిర్మాణానికి సహాయం చేయమని జాయింట్ కలెక్టర్ని అభ్యర్థించగా వారు సంపూర్ణమైనటువంటి సహాయ సహకారలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఐటీడీఏ కార్యాలయం నందు వన్ ధన్ వికాస్ కేంద్రాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను స్వీకరించారు. వీరితో పాటుగా పోలవరం డిఎస్పీ వెంకటేశ్వరరావు, పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు , ఐటీడీఏ ఏపీవో పివీఎస్ నాయుడు , స్థానిక తహశీల్దారు, ఐటిడిఏ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు , ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## హిందువు దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పజెప్పాలి

### హైందవ శంఖారావం కరపత్రాన్ని ఆవిష్కరణ

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం నెహ్రూ బజార్లో గల శ్రీ సాయి కళ్యాణమండపం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ. హిందూ దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పచెప్పాలని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం చుట్టూ పక్కల అనేక గ్రామాల్లో దేవాలయ ఆస్తులు అన్యాక్రాంతము అయి ఉన్నాయని దేవాలయాలు ధూప దీప నైవేద్యాలు కూడా నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని, దేవాలయాల పరిసరాలలో దుకాణాలు హిందువులకి అప్పజెప్పాలి ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయ ప్రమేయం లేని హిందూ.భక్తులనునియమించాలి.గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని.ఈ సమస్యలన్నీ పరిష్కారానికి జనవరి 5న విజయవాడలో విజయవాడలో జరగబోయే.¯హైందవ.శంఖారావానికిమార్కాపురం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా హిందువులు తరలివచ్చి తమ శక్తి ప్రదర్శన చేసి హిందూ ధర్మం పట్ల జరుగుతున్న అన్యాయాలను పరిష్కరించుకోవడానికిముందడుగువేయవలసిందిగా అనేకమంది వక్తలు కోరారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కన్వీనర్. పుల్లయ్య విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీర రావు బిజెపి నాయకులు పివి కృష్ణారావు రాష్ట్ర నాయకులు జీవి రెడ్డిమానవత జిల్లా కన్వీనర్ గుంటకల్ వనజాక్షి పట్టణం బిజెపి మహిళ అధ్యక్షురాలు మిరియాల వాసుప్రియ.తంగిరాల కిషోర్ రెడ్డి జె రామ గోపాల్ దశరథ రామిరెడ్డి తంగిరాల పద్మావతి భీమనబోయిన నారాయణ చింతగుంట రామాంజనేయులు తదితర లు పాల్గొన్నారు

## ఎస్సీ ,ఎస్టి కమిషన్లకు చైర్మన్ లను నియమించాలి

### ఎస్సీ ఎస్టీ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలకు ఎస్సీ ఎస్టీ డీఎస్పీలను లను నియమించాలి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రెస్ క్లబ్ లో నీలం నాగేంద్రం విలేకరులతో మాట్లాడారుఎస్సీ ఎస్టీ కమిషన్ లకు జ్యూడిషియల్ పవర్ కల్పించి చైర్మన్ లను నియమించాలని కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 5 నెలలు అయినా ఇంతవరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు చైర్మన్ లను నియమిచ్చలేదాన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎస్సీ ఎస్టీ లకు జరిగిన దాడులకు కేసులు పెట్టటం లేదన్నారు. ఒకవేళ ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టినా స్థానిక DSPలు MLAల కనుసన్నల్లో ఫాల్స్ గా రెఫెర్ చేస్తున్నారన్నారు. మరికొంతమంది కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. కానీ స్థానిక కూటమి నాయకులపై గత ప్రభుత్వం లో సోషల్ మీడియా లో పెట్టిన పోస్టుల పై ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్





చేస్తున్నరన్నారు. ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న ప్రతిపక్షాల రాజకీయ నాయకులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ ఎస్ టి యాక్ట్ కేసుల్లో సుప్రీం కోర్టు ఎటువంటి విచారణ లేకుండా పిర్యాదు నమోదు చెయ్యాలని ఆదేశించినా పోలీస్ అధికారులు పక్కన పెట్టేసారన్నారు. యర్రగొండ పాలెం లో తూమటి చెన్నమ్మ అనే దళిత మహిళను చెత్తిస్ ఘడ్ కు చెందిన యువకుడు అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో మణుగూరులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వెయ్యకుండా రేప్ జరగలేదని పూర్వపు యర్రగొండపాలెం సీఐ రాములు నాయక్ బుకాయించారన్నారు.తాను పిర్యాదు చేసి చెత్తిస్ ఘడ్ నుండి నిందితుడి క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించరన్నారు. 8నెలల అయినా గాని చెన్నమ్మ హత్యాచార హత్య కేసులో ఫైనల్ రిపోర్ట్ ఎస్పీ కార్యాలయానికి చేరలేదాన్నారు. అందుకే గతంలో ఉన్నట్టు ప్రతి జిల్లాకు ఇద్దరు ఎస్సీ ఎస్టీ డిఎస్పీలను వెంటనే నియమించా లన్నారు. వర్గీకరణ అమలుకు కమిషన్ వేస్తాను అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు వెంటనే చైర్మన్ లను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం గిరిజన నాయకులుగంటసుబ్బారావు మరియు మార్కాపురం మాల మహానాడు నాయకులు జనుమాల నాగయ్య, మాలపోలు శాంతకుమార్, మరియు కాకుమాను రవి తదితర నాయకులు ఉన్నారు.

## దళితుల సంక్షేమం తెదేపా తోనే సాధ్యం

### -చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెదేపా నాయకులు

ప్రజాభూమి , రాప్తాడు



దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ,సాకే తిరుపాల్ , ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ముత్యాలప్ప అన్నారు . బుధవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెదేపా నాయకుల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమ వారికి 18 వేల కోట్ల రూపాయల ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీత, అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితుల సంక్షేమానికి వైకాపా ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని దళితుల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోనపట్ల శ్రీనివాసులు , డిష్ వెంకట్ రాముడు , గంగలకుంట కృష్ణ , మరోరు నరేష్ , డీలర్ రవి , లక్ష్మన్న నారాయణస్వామి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే గర్భవతులకు సంపూర్ణ ఆరోగ్యం వైద్యాధికారి శివకృష్ణ

ప్రజాభూమి, రాప్తాడు



పౌష్టికాహారంతోనే గర్భవతులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య అధికారి , శివకృష్ణ గర్భవతులకు సూచిం చారు . బుధవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 70 మంది గర్భిణీలకు బీపీ ,షుగర్ ,రక్త పరీక్షలు నిర్వహించి వారికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ముఖ్యంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో గర్భిణీలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ,క్రమం తప్పకుండా ఆకుకూరలు , కూరగాయలు, పండ్లు, చిక్కీలు తదితర పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని వారికి సూచించారు అనంతరం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్ మూర్తి వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్ వైద్య సిబ్బంది , నరసింహ , అరుణ, మారుతి ,శ్రీధర్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పట్టాలు ఇవ్వక పోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని కొల్లకుంట సమీపంలో పేదలు వేసుకున్న స్థలంలోనే అందరికి ఇంట్టాలను మం జూరు చేయాలని, లేని పక్షంలో పేదలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలను చేపడుతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన మూడవ రోజుకు చేరింది. బుధవారం జరిగిన ఆందోళనలో సిపిఎం నాయకులతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం, భా రత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో వారు మాట్లాడుతూ, పట్టణ వ్యాప్తంగా సొంత ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కేటాయించాలని సచివాలయంతో పాటు మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి, అధికారులందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారని, అయితే ఏ ఒక్కరూ స్పందించక పోవడంతో గతంలో కొల్లకుంట వద్ద ప్రభుత్వం సాగు పట్టా ఇచ్చిన భూమిలో పేదలు గుడిసెలను వేసుకుని జీవనం చేస్తున్నారని, సాగు పట్టాదారులు సైతం పేదలకు ఇవ్వడానికి కదా అని వ్యతిరేకించకుండా సహకరించారన్నారు. 8 నెలల నుంచి పేదలు గుడిసెలను వేసుకుని జీవనం చేస్తున్నారని, అక్కడ ఎవరికి ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధ రాత్రి పోలీసులు జెసిబిలను పెట్టి ఎలా కూల్చుతారని ప్రశ్నించారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు అక్కడ గుడిసెలను వేసుకున్నా వారందరికి పట్టాలను మంజూరు చేయడంతో పాటు గృహ నిర్మాణ పథ కం ద్వారా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఇంటి పట్టా మంజూరు చేసే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమణ, రాజప్ప, రాము, రామకృష్ణ, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ, లక్ష్మీదేవి, అమ్మ సరస్వతి, నర్సింతాజ్, ఆయేషాతో పాటు పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొన్నారు.



## ఎన్.పి.సి.ఐ అనుసంధానంతోనే లబ్ధిదారులకు లబ్ధి

### -మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్

ప్రభుత్వ పథకాల డబ్బులు బ్యాంకులో లబ్ధిదారుల ఖాతాలో జమ కావాలంటే ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను ఎన్.పి.సి.ఐ అనుసంధానం చేసుకోవాలని ఎంపిడిఓ సరస్వతి సూచించారు. బుధవారం ఆమె తన చాంబర్ లో మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 14 గ్రామ పంచాయితీలలో ఉన్న ప్రజలందరూ ప్రభుత్వం నుంచి సక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ కావాలంటే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ వెంటనే సంబంధిత బ్యాంక్ లేక పోస్ట్ ఆఫీస్ లో ఎన్.పి.సి.ఐలో అనుసంధానం చేసుకోవాలన్నారు. ఇలా చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందే సబ్సిడీ నిధులు నేరుగా డిబిటి పద్దతిలో లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. లేని పక్షంలో జమ కావన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ తప్పని సరిగా



అనుసంధానం చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు ఆధార్ కార్డులకు మొబైల్ నెంబరు లింక్ చేసుకోవాలని కోరారు. ఈ విషయంలో గ్రామ సచివాలయాల్లో సంక్షేమ కార్యదర్శులను సంప్రదించి, అవసరమైన డాక్యుమెంట్లు తీసుకుని, బ్యాంకు, తపాలా కార్యాలయాల్లో వారి ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అనంతరం వాటి వివరాలను సచివాలయాల్లో వెల్ఫేర్ కార్యదర్శుల వద్దకు ఇచ్చి వివరాలను నమోదు చేసుకొసుకుని, సంక్షేమ పథకాల ద్వారా అందే సబ్సిడీని పొందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికార సరస్వతి వివరించారు.

ప్రజాభూమి



# పిబిసి ద్వారా కాలువకు నీరు విడుదల చేస్తాం

## - పిబిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

## - బీటెక్ రవి, మునిరెడ్డి లకు రైతులు కృతజ్ఞతలు



ప్రజాభూమి, వేంపల్లె

పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా మండలంలోని పాములూరు, కత్తులూరు, అయ్యవారిపల్లి, అమ్మగారిపల్లి గ్రామాలకు రెండు రోజుల్లో సాగు, తాగు నీరును విడుదల చేస్తామని పిబిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. నీటి లభ్యత తగ్గి బోర్లు ఇంకిపోయాయని, దీంతో పంటలు దెబ్బతిని నష్టపోయే పరిస్థితి నెలకొని ఉందని కన్వీనర్ రామమునిరెడ్డి ఇంజనీరింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పీబీసీ నుంచి కొత్తపల్లి చెరువుకు, అక్కడి నుంచి కత్తులూరు, అమ్మగారిపల్లి కాలువకు నీరు విడుదల చేస్తామని రైతులకు హామీనిచ్చారు. వర్షపాతం తక్కువగా ఉందని, నీరు విడుదల ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు శాతం పెరుగుతుందని ఇంజనీర్ అధికారి వెల్లడించారు. అలాగే రైతు సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేసిన పులివెందుల టిడిపి ఇంఛార్జి బీటెక్ రవి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి లను రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి, నాగిరెడ్డి, గంగాధర్ రెడ్డి, శివకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో 17న సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లెలోని శ్రీ షిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 17వ తేది ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ చర్మవ్యాధుల వైద్యులు డా.ఉదయకిరణ్ రాజాచే ఉచిత చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకునిర్వహించబడుతుందన్నార.ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. కావున వేంపల్లె మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది.

# మొక్కలు నాటండి జీవనాధారాన్ని మెరుగుపరచుకోండి




ప్రజాభూమి, బద్వేల్

బద్వేల్ మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశం ఉపాధి హామీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 45 గ్రామాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ జి. లావణ్య మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు మరియు ఎక్కడైతే చెట్లు ఎక్కువ ఉంటాయో అక్కడ వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉంటుందని ఈ పడిన నీటిని వ్యవసాయ అభివృద్ధి, పశువులకు మేత, మరియు అనేక రకాల అవసరాలకు ఈ నీటిని ఉపయోగించుకోవచు అని అన్నారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీడి ఆనందం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు మరియు ప్రజల జీవనాధారం కల్పించుటకు నిరంతరం కృషి చేస్తామని చెప్పడం జరిగింది. గ్రామాలు బాగుంటే పట్టణాలు బాగుంటాయి పట్టణాలు బాగుంటే దేశం బాగుంటుందని ఆయన అన్నారు. దీని కొరకు ఇప్పుడు జరుగుతున్నటువంటి ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని అన్నారు. అలాగే ఏ.పీ.ఓ ప్రత్యూష మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఉపాధి హామీ పనులు చేసుకుని లబ్ధి పొందుటకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో తులసి దామోదర పూజ

ప్రజాభూమి, వేంపల్లె



బుధవారం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా వేంపల్లె శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ముక్కోటి దేవతలు కొలువై ఉండే తులసి బృందావనం సమక్షంలో విష్ణు సహస్రనామ పారాయణం, తులసి దామోదర పూజ నిర్వహించామని మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు కృష్ణ తులసి అష్టోత్తరాలు,నిర్వహించి ఉసిరిక దీపాలు వెలిగించి, తులసి ప్రదక్షణం నిర్వహించామన్నారు.



# "సాన్స్"కార్యక్రమం'

ప్రజాభూమి, గోకవరం

గోకవరం మండలం కొత్తపల్లి పి.హెచ్.సి.నందు ఆరోగ్య విస్తరణాధికారి యెస్.శంకర్ ఆధ్వర్యములో "సాన్స్"కార్యక్రమం" బాల్య న్యుమోనియా రక్షణ, నివారణ కోసం సమాజంలో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యము 5సం. లోపు పిల్లలకు ఆరోగ్య సిబ్బంది గృహ తనిఖీ నిర్వహించి పిల్లలలో రొంప దగ్గు ,తీవ్ర మైన జ్వరం, డొక్కలు ఎగర వేయడం వంటి లక్షణాలు కనిపించినచో సర్వే చేసి వారికి చికిత్స కు సమీప పి.హెచ్.సి లకు తరలించి వైద్యము చేస్తారని తెలిపారు. కొత్త పల్లి గ్రామములో జరిగిన ర్యాలీ నందు హెచ్.వి.అరుణోనమ్మ, ఎమ్.ఎల్.హెచ్.పి.లు,ఏ.ఎన్.ఎమ్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు. ఆశాలు పాల్గొన్నారు.

# యోగుల పర్వతంపై కార్తీక దీపోత్సవం ఏర్పాట్లు



ప్రజాభూమి, రామచంద్రపురం



శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలో ఉన్న యోగుల పర్వతంపై అఖండ కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ తెలియజేశారు.. ఈ కార్తీక దీపోత్సవానికి సంబంధించిన గోడపత్రికలను తిరుపతిలోని నేరేళ్ళమ్మ ఆలయంలో ఆవిష్కరించారు. యోగుల పర్వతం పైకి భక్తులు కార్తీకదీపంకు సంబంధించిన నెయ్యి, ఒత్తి, పూజా సామాగ్రి కొండపైకి ప్రతిరోజు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి పర్వదినం రోజు సాయంత్రం ప్రతి సంవత్సరం చేసే ఆనవాయితీలో భాగంగా యోగుల పర్వతంపై 1503 లీటర్ల ఆవు నెయ్యి తో 2007 మీటర్ల ఒత్తితో ఆరడుగుల కొప్పెర లో కార్తీక దీపోత్సవం జరుగుతుందని. కార్తీక మాసంలో శివ కేశవులు జ్యోతి రూపంలో భక్తులందరికీ దర్శనమిస్తారని, ప్రతి కుటుంబం కార్తీకమాసంలో 365 ఒత్తులతో భక్తిశ్రద్ధలతో దీపం వెలిగించి దీపారాధన చేస్తే సకల పాపాలు తొలగి జ్ఞాన జ్యోతులు మనలో వెలుగుతాయని తెలిపారు ఈ దీపోత్సవ వేడుకకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆ రోజు ఉదయం దేవతా మూర్తులకు అభిషేకాలు ఉంటాయని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. భక్తులకు ఈ కార్తీక దీపోత్సవ వేడుకల్లో పాల్గొని పునీతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అమరహాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..!

ప్రజాభూమి, చంద్రగిరి:



అమరమల్టీ సూపర్ స్పెషాలిటీహాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికిప్రజల నుండి విశేష స్పందనలభించింది.చంద్రగిరి కొత్తపేట జమ్మల వీధి నందుగలప్రభుత్వరిటైర్డ్ ఎంప్లాయిస్ భవనమునందుఅమరహాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి వారి ప్రత్యేక చొరవతో బుధవారంఉచిత వైద్య శిబిరాన్నిఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకిఈసీజీ, మధుమేహం,రక్తపోటు వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.అదేవిధంగాసాధారణ జబ్బులు,గుండె జబ్బులు,ఎముకులకు సంబంధించినరోగులకు డాక్టర్ లోకేష్(జనరల్ మెడిసిన్ ),డాక్టర్ మోహన్ రావు (కార్డియాలజీ ),డాక్టర్ రవికుమార్ ఆర్థోపెటిక్ మోకాలు మార్పిడిసర్జన్)ఆధ్వర్యంలో రోగులనుపరీక్షించిసలహాలు , సూచనలు చేశారు.ఈ వైద్య శిబిరంలో 150 మందికి వైద్య సేవలు నిర్వహించారు.వీరిలో 15 మందినిమెరుగైన పరీక్షలు ,శస్త్ర చికిత్సల కోసం అమర హాస్పిటల్ కు రిఫర్ చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అమర హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ డి.పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి ఉత్పాదిక వ్యయం ఇన్పుట్ ధరల పెరుగుదల వంటి అంశాలపై రైతులకు అందించే రుణ పరిమితులను అధికారులు ప్రతిపాదించాలి.

## కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్ ఫుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ (డీఎల్టీసి-2025-26) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పాడి, మత్స్య కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణపరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల క్రింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించింది. ప్రధానంగా వరి పంటకు సంబంధించి
ఎకరాకు ఖరీఫ్ లో 40 వేలు రూపాయలు, రబీలో 42 వేలు రూపాయలు నిర్ణయించారు. జిల్లాలో రైతులు పండించే వ్యవసాయ ఇతర వాణిజ్య పంటలకు, మత్స్య రంగంలో రొయ్యలు, చేపలు సాగుకు గత ఏడాది నిర్వహించిన పెట్టుబడి మొత్తాలను ఈ సంవత్సరం యధాతధంగా ఆమోదించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశు కేసీసీ లబ్ధిదారులకు పాడి గేదేలకు 30వేల రూపాయలు, పాడి ఆవులకు 25వేలు వర్కింగ్ క్యాపిటల్ గా నిర్ణయించారు. కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు

ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో ఆర్.వీ.నరసింహ రావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ కరుణాకర్, సరికల్చర్ డీడీ బి.గీతారాణి, హార్టికల్చర్ అధికారిణి కె.శైలజ, ఎస్బీఐ డీప్యూటి రీజనల్ హెడ్ నారాయణ, లీడ్ బ్యాంక్ అధికారులు, ఇతర బ్యాంకుల అధికారులు, అభ్యుదయ రైతులు ఆర్.నవీన్ కుమార్, కె.మంగరాజు, డీసీసీబీ బ్యాంకు జీఎం పీ.ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఎన్ డి సి వ్యాపారస్తులకు అద్భుతమైన ఒక వరం

## అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

డిపార్టుమెంటు ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో ప్రతి వర్తకుడు చేరి, డిజిటల్ వ్యాపార కార్యక్రమాలు సులువుగా నిర్వహించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ బుధవారం సూచించారు. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)పై కాకినాడ నగరంలోని మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో మెప్మా ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన గూగుల్ వర్చువల్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ ఎన్ డి సి వ్యాపారస్తులకు ఒక అద్భుతమైన వరమని ఆయన వ్యాఖ్యానించారు. ఏ. పీ లో స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు కూడా ఈ డిజిటల్ కామర్స్ ఆన్లైన్ నెట్ వర్క్ ద్వారా మార్కెట్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఫ్లిప్ కార్ట్, పేటీఎం, అమెజోన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మేటా సంస్థలతో అనుసంధానించబడి హెల్త్ కేర్ ప్రొడక్ట్ నుంచి ఫిన్ టెక్, అగ్రి బిజినెస్ కర్యకలాపాలు ఓఎన్‌డీసీ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఓ ఎన్ డీ సీ నెట్ వర్క్‌ను రాష్ట్రంలో మెప్మా ఆధ్వర్యంలోని వివిధ నగరపాలక సంస్థలలో అభివృద్ధి పరిచి చిన్న, మధ్య తరహా ఉత్పత్తి, అమ్మకందారులు, కొనుగోలుదారులకు ఆదాయం పెంచాలనే ఉద్దేశంతో ఈ వర్చువల్ మీటింగ్ నిర్వహించామన్నారు. నగరంలో ఉన్న ప్రతి ఒక్క వర్తకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, సీఎంఎం వెంకట్రాజు, మార్కెటింగ్ టీఈ మంగాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్చంట్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు ఓఎన్‌డీసీ, మై స్టోర్ యాప్ కోఆర్డినేటర్ బ్లెస్సీ, ఎస్ఎంసీ ఎన్ఎన్ఆర్ శ్రీనివాస్, డీఎంసీ మహాలక్ష్మిలు ఓఎన్‌డీసీపై శిక్షణ ఇచ్చారు.



# పార్టీ కోసం శ్రమపడితే తెలుగుదేశం మంచి స్థానం కల్పిస్తుంది:డా. చప్పిడి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి,కాకినాడరూరల్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న విడుదల చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు అభిమానులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, శ్రీ యుతులు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ సిటీ నియోజకవర్గం శాసనసభ్యులు వనమాడి కొండబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## రేపు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శుక్రవారం మండల పరిషత్ శ్రీ శక్తి భవనములో ఒకరోజు శిక్షణను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డీజిల్ అసిస్టెంట్లు ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఆయన కోరారు. రాబోయే 2025-26 సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీల అభివృద్ధి దానికి చేపట్ట వలసిన ప్రణాళిక తయారీని శిక్షణా తరగతులు వివరిస్తామని దానికి అనుగుణంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రణాళిక తయారు చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. శిక్షణకు అందరూ తప్పక హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## సౌమ్యనాథ స్వామిని దర్శనం చేసుకున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మెడ విజయ శేఖర్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారితో కలిసి సౌమ్యనాథ స్వామి దర్శనం చేసుకున్న తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు హాజరైన కలెక్టర్‌కి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు అనంతరం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు ఈ కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ లక్ష్మీ నరసయ్య, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, ఆడుపూరు బాబు, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసుల రెడ్డి సుబ్బారెడ్డి, ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, లేపాకు సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, పాటూరు తెదేపా నాయకులు శ్రీనివాసులు శంకర, శంకర్ రాజు, మదన్మోహనాపురం సర్పంచ్ చుక్కా యానాది, పాల రమణయ్య, చింతలకుంట నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద మెడిసిన్ పై అవగాహన

### - ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, నిత్యము ఆచరించవలసిన పనులను గురించి వివరించారు. అనంతరం కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మనం ఆచరించవలసిన హెల్త్ డైట్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐ లైఫ్ స్టైల్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ కోఆర్డినేటర్ వి సాయి కీర్తన మాట్లాడుతూ ఆయుర్వేదం ద్వారా తయారు చేయబడిన మెడిసన్ ఉపయోగించడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా హెల్త్ త్వరగా నయమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.విశ్వనాథ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మానవుని యొక్క జీవన విధానంలో ప్రస్తుతం ఎదురవుతున్న అనేక అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం ద్వారా పరిష్కారమవుతాయని ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా ఆయుర్వేదిక్ మెడిసిన్ గురించి పలు ఉదాహరణలతో విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. సుజాత డిస్టిక్ కో ఆర్డినేటర్ మరియు ఎం ఐ మార్కెటింగ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది తమకు ఎదురైన అనారోగ్య సమస్యలు తాము ఆచరించిన ఆయుర్వేదిక్ మెడిసిన్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, షేక్ షఫీ ఉద్దీన్, బి రామకృష్ణ మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్, విద్యార్థిని, విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులు కూడా పాల్గొన్నారు.

## ట్రాన్ ఫార్మర్ పగలగొట్టి వైర్ చోరీ

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని నల్లబల్ల ధోబి ఘాట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి వైర్ చోరి చేశారు. పోలీసుల సమాచారం మేరకు నల్లబల్ల పరిధిలోని దోబీ ఘాట్ వద్ద ఉన్న 16kvA సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని అల్యూమినియం వైర్ చోరీ చేశారని దాని విలువ దాదాపు పదివేల రూపాయలు ఉంటుందని ఏపీ డి సి ఎల్ ఇన్చార్జి ఏఈ శ్రీనివాస రాజా వర్మ వర్మ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లిన టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో ని అరటి శీతల గిడ్డంగి, అరటి ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలించారు. ఈ సందర్భంగా పులివెందుల టిడిపి మాజీ పట్టణఅధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా పులివెందులకు సంబంధించిన పలు సమస్యలను ఆయనకు వివ రించి వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ంఅరటి శీతల గిడ్డంగిని వినియోగం లోకి తీసుకురా వాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని పెద్ద రంగాపురం ,బ్రాహ్మణపల్లి, ఉలిమెల్ల,చిన్న రంగా పురం,వెలమవారిపల్లె, వెంకటాపురం లో యు జి డి అండర్ డ్రైనేజీ పనులు చాలా పెండింగ్ లో ఉండడం వలన రోడ్లు అస్తవ్యస్తంలో ఉన్న వ్యవస్థ ను సరి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ హాల్ రోడ్డు , పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ నుండి ముదిగుబ్బ సర్కిల్ వరకు రోడ్డు ఇరువైపులా ఎంక్రోచ్మెంట్ అయిపోయినది వారికి పరిహారం కూడా ఇవ్వడం జరిగిందని,కానీ రోడ్డు ఉపయోగం లోకి రాలేదని,అందువలన చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నం దువలన ఈ రోడ్డుపన్నులను తొందరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ రోడ్డుకు సంబంధించి నిధులు కేటాయించాలని కోరారు. పులివెందుల మండల పరిధిలోని పోలిమేరమ్మ గంగమ్మ దేవాలయం నుండి ఇ.కొత్తపల్లి సబ్ స్టేషన్ వరకు కొత్త రోడ్డు వేయాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు.

## ప్రతి రైతు అధునాతన పద్ధతులతో టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చెయ్యండి

### సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానంటూ హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్..

ప్రజాభూమి ,వేముల

వ్యవసాయం చేసే ప్రతి రైతు కూడా అధునాతన పద్ధతులతో టెక్నాలజీని ఉపయోగించి లాభాలు పొందే దిశగా వ్యవసాయం చేయాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్.చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం వి.కొత్తపల్లె లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కడప జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.అందులో భాగంగా అరటి తోటలు మరియు పూల తోటలు అదేవిధంగా రైతుల అవలంబించే అధునాతన వ్యవసాయ పద్ధతులుద్వారా చామంతి మరియు అరటి తోటలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండించే పంటలను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగులు సాధించడానికి అధునాతన వ్యవసాయ పద్ధతులను మరియు అధునాతన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే రైతులు పండించే విధానం గురించి రైతుల ద్వారా క్లుప్తంగా అడిగి తెలుసుకొని,వారికి తగిన సూచనలు సలహాలను తెలిపారు.రానున్న కాలంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా మరియు సకాలంలో మార్కెటింగ్ ఉండే దిశగా ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయం చేసే రైతులందరినీ ఒక గ్రూపుగా ఏర్పాటు



చేసుకోవాల్నిరైతులకు వారు పండించే పంటలకు సకాలంలో మార్కెటింగ్ మరియు మద్దతు ధర పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులకు ఆదేశాలను జారీ చేస్తూ,రానున్న రోజులలో కోల్డ్ స్టోరేజ్ మరియు ప్యాక్ హౌస్ లను నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సకాలంలో వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలను పొంది లాభాల దిశగా అడుగులేయాలని రైతులను కోరారు.టెక్నాలజీలో భాగమైన డ్రోన్ ఉపయోగాలను తెలుపుతూ పంటలకు పిచికారి చేసేటటువంటి డ్రోన్ డెమోను రైతులకు చూపించారు.రైతులు మాట్లాడుతూ టెక్నాలజీలో భాగమైన పలు రకాల యంత్రాలను కొనుగోలు చేయాలంటే అధిక మొత్తం చెల్లించవలసి వస్తుందని,అందుకు తమకు అంత స్తోమత లేకపోవడం వలన అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుపుతూ..ఈ సమస్య పరిష్కార మార్గానికి తమకు వ్యవసాయానికి సంబంధించిన యంత్రాంగ పరికరాలను సబ్సిడీ ద్వారా తమకు అందించాలని అందులో ముఖ్యంగా విత్తనపు సామాగ్రి మరియు మినీ ట్రాక్టర్లు,డ్రిప్పుకు సంబంధించిన పరికరాలు,పిచికారీ చేసే యంత్రాలను అందించాలని కలెక్టర్ కు రైతులు తెలిపారు.అయితే ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తద్వారా రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరావు,ఉద్యాన శాఖ జిల్లా అధికారి సుభాషిని, ఏపీఎమ్ ఐపి పిడి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్డీవో భాను శ్రీ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి,టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి,ఉద్యానవన శాఖ అధికారి రాఘవేందర్ రెడ్డి,మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ ఇందిరా రాణి,రెవిన్ ఇన్స్పెక్టర్ ప్రసన్న,పకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి రామ్మోహన్ నాయుడు మండల రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

### - టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




సూపర్ 6 పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతోందని జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు బుధవారం వేంపల్లెలో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మహమ్మద్ షబ్బీర్, సింగారెడ్డి జయచంద్రారెడ్డి, బాలస్వామి రెడ్డి, ఆర్ వి రమేష్, నిమ్మకాయల దర్బార్, మల్లంగి భాస్కర్ రెడ్డి, జగన్నాథ రెడ్డి తదితర నాయకులతో కలిసి వేంపల్లె పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సింగారెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని, సూపర్ 6 పథకాల వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని అన్నారు. . సభ్యత్వం కోసం టీడీపీ కార్యకర్తలే కాకుండా ప్రజలు కూడా స్వచ్ఛందంగా సభ్యత్వం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్ , మల్లంగి భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు భీమా ఇస్తుందని అన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి, గంగాధర్, రామగంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, శేఖర్, నాగిరెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, రెడ్డి కిషోర్, వెంకటేష్, హరికుమార్ రెడ్డి తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అధికారులుసూచించిన మోతాదు మేరకే రైతులు క్రిమిసంహారక మందులు ,పిచికారి చేసుకోవాలి

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరది లోని రాజు గురువాయ పల్లె లో బుధవారం వ్యవసాయ అధికారులుపొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎడి ఏ .వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి, మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు తెలిపిన మోతాదులోనే క్రిముసంహారిక మందులు పిచికారి చేసుకోవాలన్నారు. రబీ సీజన్ లో పంటలు వేసిన ప్రతి రైతు పంటపై ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు.శనగ పంట లో వేరు కుళ్లు తెగులు రాకుండా తగు నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. అలాగే వేరు కుళ్లు తెగులు సాగు చేసిన పంటలో అక్కడక్కడ కనిపిస్తుంది అని నివారణకు గాను హెక్సా కోనజోల్ అనే మందును 2 యమ్. యల్.ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని కోరారు.అలాగే రైతులు రభి సీజన్ లో సాగు చేసిన ఆయా పంటలకు పంట బీమా చెల్లించాలి అని తెలిపారు.ప్రతి రైతు సాగు చేసిన పంటలకు మాత్రమే పంట బీమాకు సంబంధించి ప్రీమియం చెల్లించాలి.పంట సాగు చేయకుండా పంట బీమా చెల్లిస్తే ప్రీమియం డబ్బులు నష్ట పోతారని రైతులకు సూచించారు.రైతులు పంట బీమా ప్రీమియం వివరాలు గురించి ఆర్ యస్ కె సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.ప్రతి రైతు బ్యాంకుల్లో రుణాలు తీసుకునేవారు తప్పనిసరిగా బ్యాంకు లోనే ప్రీమియం డబ్బులు చెల్లించాలని కోరారు.ఒక వేళ రైతులు రుణాలు తీసుకోకుండా ఉన్న నాన్ లోని రైతులు బయట కామన్ సర్వీస్ సెంటర్ లో గాని సచివాలయంలో గాని సంప్రదించి ప్రీమియం డబ్బులు చెల్లించాలి అని సూచించారు. ప్రతి రైతు పంట బీమా చేసుకొని ధీమా గా ఉండాలి అని తెలిపారు.అనంతరం రైతులతో గ్రామ సభ నిర్వహించి శనగ పంట సాగులో పలు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యమ్ పి ఈ ఓ యమ్.జ్యోతి,గ్రామ నాయకులు ఆర్.శివ శంకర రెడ్డి, చింతా మధు సాగర్ రెడ్డి,శివరామిరెడ్డి, సాయి నాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు మరియు రైతులు పాల్గొన్నారు.

## కడియాల బ్రదర్స్ ఆధర్వంలో అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి దేవస్థానం లో కడియాల లక్ష్మీనారాయణ,కడియాల నాగజనార్ధన అయ్యప్ప స్వాములకు బుధవారం మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు. ముందుగా కడియాల బ్రదర్స్ లక్ష్మీనారాయణ, నాగ జనార్ధనలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, అయ్యప్ప భక్తమండలి, ఆలయ కమిటీ సభ్యులు వారికి పూలమాల దుశాలవాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షను వడ్డించారు .ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి భక్తులకు ప్రతి ఏటా బిక్షను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు భిక్షను ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు .ఈ సందర్భంగా భిక్ష ఏర్పాటు చేసిన కడియాల బ్రదర్స్ ను అయ్యప్ప స్వామి భక్తులు ఆశీర్వద వచనాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప భక్తి మండలి సభ్యులు పాల్గొన్నారు.ల




## కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని వారికి ఎల్లవేళలా అండగా ఉంటాం ప్రజాదర్బార్లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

వైకాపా నాయకుల,కార్యకర్తల రుణం తీర్చుకోలేని దని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ప్రజలు,కార్యకర్తల సమస్యల పరిష్కారమే ధ్యేయ మని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఆయన తన నివాసంలో ప్రజా దర్బార్ కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి వద్ద నుంచి వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలకే కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని, కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులు దౌర్జన్యాలు మితిమీరిపోయాయ న్నారు.కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఏ సమయం లోనైనా అందుబాటులో ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంతో గౌరీదేవి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు కుంకుమార్చన తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారుల పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఐదు రోజులపాటు కార్తీక మాస మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రెసిడెంట్లు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ప్రెసిడెంట్లు కొత్తూరు రెడ్డయ్య, ఆరుశేర్ల రంగయ్య, ఆకుతోట సంఘం సభ్యులు, మహిళా మండలి సభ్యులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కలెక్టర్ కు వినతి



ప్రజాభూమి, పులివెందుల

జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ బుధవారం పులివెం దుల పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలపై పులివెందుల మునిసిపల్ ఛైర్మెన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్,జెసియస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లతో కలెక్టర్ ను కలసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ లో నెలకొన్న పలు సమస్యల గురించి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పాడా ను రద్దు చేయడం తో పులివెందుల మునిసిపాలిటీ లో వాటర్ గ్రిడ్ పను లు నిలిచిపోయాయన్నారు. అలాగే రోడ్లు ,కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఆయనకు వివరించి,వినతిపత్రం అందజేశా రు.సమస్యలు విన్న కలెక్టర్ పులివెందులలో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ , జేసియస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, ఖాదర్ భాష, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాభూమి



# జిల్లాకు మరిన్ని పతకాలు తీసుకు రావాలి

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ఆకాంక్ష
- "స్కేటింగ్"లో రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీ అభినందన



ప్రజాభూమి, అనంతపురము

జిల్లాకు మరిన్ని పతకాలు తీసుకు వచ్చి జిల్లాకు పేరు తేవాలని అనంత పురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీ నారాయణ ఆకాంక్షిం చారు. స్కేటింగ్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన అనంతపురం విద్యార్థులను బుధవారం ఎంపీ అభినందించారు. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ క్రీడా పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరచి పథకాలు సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్స్ తినిపించి అభినందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులను సత్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరింత మంచి ఫలితాలు సాధించాలని, వారిని ప్రోత్సహించాలని, క్రీడాకారులకు అవసరమైన వసతులు అందించి, అనంతపురం జిల్లాకు మరిన్ని పతకాలు సాధించేందుకు తమ పూర్తి సహాయాన్ని అందిస్తామన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు– పద్మావతి : 1 రజిత పతకం – హీన: 1 రజిత, 1 కాంస్య పతకాలు– హంజా హుస్సేన్: 2 స్వర్ణ, 1 రజిత పతకాలు– కాకర్ల హనీష్ కుమార్: 2 కాంస్య పతకాలు– ప్రీతి: 1 కాంస్య పతకం– స్పెషల్ క్యాటగిరీ విభాగంలో.. :– సుజిత్ హార్దిక్: 2 రజిత పథకాలు– హేమంత్: 1 రజిత పతకం.క్రీడాకారులను ప్రోత్సహించిన కోచ్‌లు నాగేంద్ర కుమార్, అంజి, అనిల్ ను, వారి తల్లిదండ్రులు, కార్యదర్శులు రవి బాల, అనిల్ కుమార్ లను కూడా ఎంపీ అభినందించారు. జిల్లా క్రీడల విభాగం అధికారులు కూడా విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని, అనంతపురం జిల్లాను రాష్ట్రస్థాయిలో నిలిపి, జిల్లా అధికారులకు, నాయకులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీ కోరారు.

## నేటి నుండి లేపాక్షిలో గ్రంథాలయ వారోత్సవాలు.

ప్రజా భూమి, లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షి లోని గ్రంథాలయంలో నేటి నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి జయసింహరాజు తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం నుండి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16 న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య తదితరుల జీవిత చరిత్రలు విద్యార్థులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. 17న కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితల సందేశాలు, 18 న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనము, వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా పోటీలు నిర్వహించడం, 19వ తేదీన మహిళా దినోత్సవం ప్రత్యేకతలు వివరణ, 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, అనంతరం పాఠశాల లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందివ్వడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, మండల ప్రజలను గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఒక ప్రకటనలో తెలిపారు.




## రఘురామకృష్ణం రాజుకు ఎమ్మెల్యే దగ్గుబాటి శుభాకాంక్షలు

ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజును బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులతో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సౌత్ కెనాల్ లో పూడిక తీత, ముళ్ళ పొదల తొలగించేల చర్యలు మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి,తాడిపత్రి



శింగనమల నియోజకవర్గం నార్పల మండలంలోని సౌత్ కెనాల్ కి సాగునీరు వచ్చే తుంపెర సెటర్ ను బుధవారం మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలుగదేశం పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి పర్యటించారు. అక్కడ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నటి వంటి ముళ్ల పొదలు, పూడిక తీత తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముళ్ళ పొదలు తొలగింపు,పూడిక తీత పనులతో ఈ సౌత్ కెనాల్ నుంచి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి, బొప్పేపల్లి చెరువులకు సాగునీరు సాఫీగా అందించవచ్చునని తెలిపారు. సౌత్ కెనాల్ వద్దనే టీడీపీ నేతలతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.

## కండిషన్ లేని ఆర్టీసీ బస్సులు-ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




శాస్త్ర సాంకేతికం ఎంతో అభివృద్ధి చెందుతున్నా ఆర్టీసీ తీరు మాత్రం మారడం లేదు. ఆర్టీసీ సర్వీసులు ఎక్కడపడితే అక్కడ నిలబడి పోతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. తరచూ ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నా అధికారులు మాత్రం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. రొద్దం నుంచి హిందూపురానికి వెళ్లే ఆర్టీసీ బస్సు మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో మండలంలోని చిన్నమంతూరు సమీపంలో మరమ్మతుకు గురై ఆగిపోయింది. రాత్రి సమయాలలో చిన్నమంతూరు, చెరుకూరు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు రాత్రి 8 గంటల సమయంలో నానా అవస్థలు పడుతూ గ్రామాలకు చేరుకున్నారు. బస్సు రిపేరు విషయాన్ని డ్రైవర్, కండక్టరు హిందూపురం డిపోకు తెలియజేశారు. అయితే సంబంధిత మెకానికులు వచ్చే వరకు డ్రైవర్, కండక్టర్ ఇద్దరు మాత్రమే బస్సుకు కాపలాగా నిలిచిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో వారు కూడా బిక్కుబిక్కుమంటూ ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించింది. అయితే ఇద్దరూ కూడా అక్కడ మగవారే ఉండడంతో ఎలాంటి సమస్య లేకపోయింది. ఇప్పటికైనా హిందూపురం – రొద్దం రూట్లకు కండిషన్ లో ఉన్న బస్సులు సరైన సమయానికి నడుపాలని స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరుచున్నారు.

# రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలి

- యువకులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని పాతఊరులో పాత సిడి హాస్పిటల్ ఆవరణలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ప్లేట్లెట్ కాంపోనెంట్ సపరేటర్, 25 కిలోఓల్ట్స్ సోలార్ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రెడ్ క్రాస్ మెంబర్ కాపు రామచంద్రారెడ్డి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ కేహెచ్ మౌనాష్, వైస్ చైర్ పర్సన్ డా.జి.లక్ష్మణ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్‌సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలని, ఎన్నో సేవలను ప్రజలకు అందించాలన్నారు. రెడ్ క్రాస్ తో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుకెళ్లాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు



సిఎస్ఆర్ యాక్టివిటీ కింద రూ.30 లక్షల విలువైన ప్లేట్లెట్ కాంపోనెంట్ సపరేటర్, రూ.16 లక్షల విలువున్న 25 కిలోఓల్ట్స్ సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని ముమ్మరంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. మెంబర్షిప్ లో రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉండడంతో గవర్నర్ అవార్డు జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీని ఉత్తమ సొసైటీగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజాసేవలో రక్తం అందుబాటులో ఉంచాలని, యువకులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి మెంబర్షిప్ తీసుకోవాలని, అవసరమైనప్పుడు




అందుబాటులోకి వచ్చి ప్రజాసేవ చేయాలన్నారు.జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ప్రతి ఒక్క యువత రక్తదానం చేస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఎంతోమందికి సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ కంట్రోల్ అథారిటీ అడిషనల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ జెడ్ఎం హమంత్, తహసీల్దార్ హరికుమార్, రెడ్ క్రాస్ సెక్రెటరీ మోహన్ కృష్ణ, అదనపు వైద్యాధికారి డా.అనుపమ జేమ్స్, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎన్సిసి మురళి, నీరజ, జైను బేగం, కార్తీక్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్స్, పవర్ గ్రిడ్ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## ఇరువురు మద్యం విక్రేతలు అరెస్ట్

-మద్యం ప్యాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం -ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య ఆదేశాల మేరకు హిందూపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం విస్తృత దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి మండలాల పరిధిలో దాడులు నిర్వహించి ఇరువురు కర్ణాటక పద్యం విక్రేతలను అరెస్టు చేయడంతో పాటు 171 మద్యం ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. లేపాక్షి మండలం హంద్రీనీవా కాల్వ వద్ద గొంగటిపల్లికి చెందిన భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి నుండి 48 హైవార్డ్స్ విస్కీ ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే హిందూపురం రూరల్ మండలం కొటిపికి చెందిన రామకృష్ణప్ప అనే వ్యక్తి నుండి 123 హైవార్డ్స్ మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇరువురు నుండి మొత్తం 171 మద్యం ప్యాకెట్స్ (లీటర్లు 17.89)ను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు వివరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్ , వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించండి

-రుణాలు సంఘాలకి అందేలా చూడాలి-మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు




ప్రజాభూమి, హిందూపురంటౌన్

ప్రభుత్వ పథకాలపై ఇప్పటికే గ్రామ స్థాయిలో ప్రజలకు సమగ్రంగా వివరించామని, మాతోపాటు మండల స్థాయిలో ఉన్న మండల ప్రాదేశిక మెంబర్లు, గ్రామ సర్పంచులు ప్రజలకు వివరించి, అర్హులు ఆ పథకాలను పొందే విధంగా చూడాలని మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులను కోరారు. హిందూపురం రూరల్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ రత్నమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెడ్ పి టి సి నాగభూషణ, ఎంపీడీఓ సరస్వతితో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి సురేంద్రనాయక్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 8750 ఎకరాల పంటకు సంబంధించి ఈ పంట నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో అత్యధికంగా మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని, పంటకు కత్తెర పురుగు రావడంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. దీనికోసం ఇప్పటికే గ్రామస్థాయిలలో గ్రామ సభలు నిర్వహించి కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కంది పంట సాగు చేసుకుంటే మంచి దిగుబడి వస్తుందని, దీనికి కాయదొల్చు పురుగులు పట్టే అవకాశాలు ఉన్నాయని, దీనిని నివారిస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి అధికారులు ఒక బృందంగా ఏర్పడి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టి, ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు మట్టి నమూనాలను సేకరించి పరిశోధన కేంద్రాలకు పంపడం జరిగిందన్నారు. వాటి ఫలితాలు రాగానే ఆ భూముల్లో ఎలాంటి పంటలు వేస్తే అధిక దిగుబడి వస్తుందో అలాంటి పంటలు రైతులు వేసే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు. మండలానికి 512 మెట్రిక్ టన్నుల ఎరువులు రావడం జరిగిందని, ఈ ఎరువును మండల వ్యాప్తంగా ఉన్న ఆర్బికే కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. దీంతోపాటు వ్యవసాయ శాఖ ద్వారా అంది సేవల గురించి వివరించారు. గృహ నిర్మాణ శాఖ డి ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లో భాగంగా 2014–19 మధ్యలో నిర్మాణం చేపట్టి, ఆగిన గృహ నిర్మాణాలను ప్రస్తుతం పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఆ సమయంలో 1346 దరఖాస్తులు ఉన్నాయని, ఇందులో 329 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులకు సూచించామన్నారు. వీటితో పాటు గత ప్రభుత్వం మండల వ్యాప్తంగా 1472 గృహాలను మంజూరు చేసిందని, ఇందులో 724 పూర్తి అయ్యాయని, మిగిలిన 748 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, ఇవన్నీ కూడా 2025 మార్చి లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోకపోతే, నిధులు వెనక్కి వెళతాయన్నారు. గృహ నిర్మాణ శాఖలో నిధులు పుష్కలంగా ఉన్నాయని, నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ మాట్లాడుతూ, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలకు వివరించి సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కోరారు. వెలుగు సిసి మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న లక్ష్యానికి మించి మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడం జరిగిందని వివరించారు. వీటితో పాటు సమైక్య నిధుల నుంచి సైతం మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహకరించామన్నారు. వీటితోపాటు అదనపు రుణాలు ఇవ్వడానికి కోసం గ్రామస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నామని, సర్వేకు అందరూ సహకరించాలని కోరారు. ఈ విషయంపై వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, మరి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఎస్.బి.ఐ. ఏడిబి బ్యాంకులో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు పంట నష్టపోయి వారు చెల్లించకపోవడంతో వారి భార్యలు మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాల ద్వారా అడ్జస్ట్ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగు సీసీలు వారితో చర్చించి ఎలాంటి షరతులు లేకుండా మహిళా సంఘాల వారికి రుణాలు మంజూరు జరిగే విధంగా చూడాలని కోరారు. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ హారతి రెవెన్యూ శాఖ ద్వారా అందే సేవల గురించి వివరించారు. రెవిన్యూ సమస్యల పైన ప్రస్తుతం అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ సమస్యలు ఉంటే గ్రామ సభల్లో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. దీపం– 2 గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో సరిగా జమ కావడం లేదని సభ్యులు సభా దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో సబ్సిడీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల ద్వారా అందే సేవల గురించి వివరించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షరీఫ్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

ప్రజాభూమి, అనంతపురము



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడిగా (మైనార్టీ అఫైర్స్) నియమితులైన మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ షరీఫ్ ను విజయవాడలో బుధవారం అనంతపుర అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా తుల శాంబదేవి బ్రహ్మరథోత్సవం



ప్రజా భూమి ,లేపాక్షి

మండల పరిధిలోని గోపిందేవరపల్లి గ్రామంలో తులశాంబ దేవి బ్రహ్మరథోత్సవం భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం దీపారాధన, మహాగణపతి పూజ, రక్షాబంధన, కలసస్థాపన, మహాగణపతి ,ఆదిత్యాది నవగ్రహారాధన, గణపతి నవగ్రహ లక్ష్మీనారాయణ తులశాంబ హెూమాదులను నిర్వహించారు. అమ్మవారికి అభిషేకార్చనలు నిర్వహించారు . అనంతరం పంచామృతాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. భక్తజన సందోహం మధ్యన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తజన సందోహం మధ్యన ఊరేగింపుగా ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం ముందుకు సాగింది. రథోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ,కర్ణాటక ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, లేపాక్షి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు అరుణ, గ్రామస్తులు వెంకటప్ప, ఈశ్వరప్ప, రేవంత్, అనిల్ కుమార్, చల్లపల్లి మూర్తి, గుట్టే చిక్కన్న, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నీటి పారుదల శాఖ మంత్రిని కలిసిన ఎమ్ఎల్ఏ జెసి అష్మిత్ రెడ్డి

ప్రజాభూమి, తాడిపత్రి

శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి అమరావతి సచివాలయం నందు బుధవారం నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని మర్యాద పూర్వకంగా కలిసారు. తాడిపత్రి నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని ఎమ్ఎల్ఏ జెసి అష్మిత్ రెడ్డి కోరారు. పెండెకల్లు రిజర్వాయర్ దిగువ ఉన్నటువంటి పూర్తి కానీ కాలువలను త్వరితిగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కాలువలు పూర్తి అయితే పెండేకల్లు మొదలుకొని తాడిపత్రి మండలం బోడాయి పల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చునని ఎమ్ఎల్ఏ జెసి అష్మిత్ రెడ్డి మంత్రికి వివరించారు. మంత్రి నిమ్మల రామా నాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి ఉన్న అడ్డంకులను తొలిగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677